# ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు



2 లో

స్వేచ్ఛ దినపత్రిక
# సూర్య
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
బుధవారం | 16 | అక్టోబర్ | 2024 | పేజీలు : 17






6 లో

## రామప్ప ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటి చెప్పాలి

ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సేవ చేయాలి

-రామప్ప వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 కార్యక్రమం ప్రారంభం-

-జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్



# కొనుగోళ్లకు సన్నద్ధం

- ఖరీఫ్ వరి ధ్యానం సేకరణకు అధికార యంత్రాంగం కసరత్తు
- సన్నాలకు రూ. 500 బోనస్... సన్నరకం వడ్ల సేకరణ కు ప్రత్యేక కౌంటర్లు
- ఊరూరా కొనుగోలు కేంద్రాల ఏర్పాట్లు
- మరో పది రోజుల్లో ప్రారంభం కానున్న వరి కోతలు
- ఇప్పటికే ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబంధిత అధికారులతో కలెక్టర్లు సమీక్ష

సూర్య బ్యూరో ఉమ్మడి వరంగల్, అక్టోబర్ 15: వానాకాలం సీజన్ ధాన్యం కొనుగోళ్ల కు సర్వం సిద్ధం చేస్తున్నారు. సన్న రకం ధాన్యం సాగు చేసేలా రైతులను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్వింటాలుకు రూ. 500 బోనస్ ప్రకటించింది. ఈ సీజన్ నుంచే అమలు చేయనుంది. ఈ నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మిగతా 2లో..

## అద్దె డబ్బుల కోసం గురుకుల పాఠశాలకు తాళం

అద్దె డబ్బుల కోసం తాళం వేసిన యజమాని

సామాజిక భాద్యతను మరిచి పోతే ఏలా

గతంలో అద్దె సొమ్ము తీసుకొని ఆలస్యం అయితే తాళం వేస్తారా

సంఘటనపై విచారం వ్యక్తం చేస్తున్న సామాజిక వేత్తలు



5 లో



## పదవులే లేని మనిషిగా ఎదిగిన నాయకుడు

పార్టీలకు అతీతంగా ఆయనకు మిత్రులు ఉన్నారు

ప్రజానీకానికి గుండెల్లో నిలిచిన లీడర్

ఈ ప్రాంతానికి ఆయన లేని లోటు తీరనిది

దోర్నకల్ మంచి నాయకుడిని కోల్పోయింది

అతిథి మర్యాదలకు నరేష్ రెడ్డి పెట్టింది పేరు

7 లో

## బాధితులకు నిజాయితీతో సేవ చేయాలి

వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా




2 లో

## డిగ్రీ కళాశాలలు బంద్

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా డిగ్రీ, పీజీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాల నిరసన




2 లో



## ఐలోని మల్లన్న హుండీ లెక్కింపు

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ (15) హనుమకొండ జిల్లా అయినవోలు మండల కేంద్రంలోని ప్రసిద్ధిగాంచిన శైవ క్షేత్రం శ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి దేవాలయం అయినవోలు మల్లన్నగా భక్తులకు దర్శనమిస్తున్న మల్లికార్జున స్వామి హుండీ లెక్కింపు లో భాగంగా శ్రీ మల్లికార్జున స్వామి వారి హుండీ ఆదాయం 89 రోజులకు నాలుగు లక్షల 62 వేల నాలుగు వందల నలభై నాలుగు రూపాయలు ఉండి దారా వచ్చినది వివిధ టికెట్స్ ద్వారా ఆదాయం 20 లక్షల 73 వెయ్యిల 3 వందల డెబ్బై ఆరు రూపాయలు వచ్చినది. మొత్తం రూ.25,35,820/- (టికెట్స్,హుండీ కలిపి) మిశ్రమ వెండి,బంగారం తిరిగి హుండీలో వేయనైనది. ఈ కార్యక్రమంలో దేవాలయ కార్యనిర్వహణాధికారి అద్దంకి నాగేశ్వర్ రావు, దేవాదాయ శాఖ,వరంగల్ డివిజనల్ పరిశీలకులు ఎ.అనిల్ కుమార్,ఐనవోలు పోలీస్ స్టేషన్, హెడ్ కానిస్టేబుల్ రాకేష్, యుగేందర్,రమేష్, శ్రీ లక్ష్మి వేంకటేశ్వర సేవ సమితి సభ్యులు మహబూబాబాద్ సిబ్బంది తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## డిగ్రీ కళాశాలలు బంద్



ఉమ్మడి వరంగల్ బ్యూరో, అక్టోబర్ 15, ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిగ్రీ, పీజీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు గతంలో ఎప్పుడూ లేని విధంగా నిరవధిక బంద్ కు దిగాయి. మంగళవారం కళాశాలలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ నెల 5 నుంచి ప్రభుత్వం దసరా సెలవులు ప్రకటించగా సోమవారం నుంచి తరగతులు ప్రారంభం కావాల్సి ఉంది. అయితే రాష్ట్ర ప్రైవేట్ డిగ్రీ కళాశాల యాజమాన్యాల సంఘం పిలుపు మేరకు మంగళవారం కళాశాలలు బంద్ చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ మేరకు అన్ని ప్రైవేట్ కళాశాలల ముందు ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం 2021-22 విద్యా సంవత్సరం నుంచి ఇప్పటి వరకు ఫీజు రియంబర్స్మెంట్ , స్కాలర్ షిప్ లు విడుదల చేయలేదు. దీంతో కళాశాలలు ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఏకంగా మూడేళ్ల నుంచి నిధులు రాకపోవడంతో సిబ్బందికి వేతనాలు ఇవ్వలేని దుస్థితిలో ఉన్నామని , ప్రభుత్వం వెంటనే ఫీజు రియంబర్స్ మెంట్, స్కాలర్ షిప్ లు విడుదల చేసే వరకు నిరవధికంగా కళాశాలలు మూసి వేస్తున్నట్లు యాజమాన్యాల సంఘాలు తెలపగా యూనివర్సిటి అధికారులు మాత్రం సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లామని తరగతులు, పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని సూచిస్తోంది.

# కొనుగోళ్ల కు సన్నద్ధం

మొదటి పేజీ తరువాయి..

వానాకాలం సీజన్ ధాన్యంసేకరణ కు అధికార యంత్రాంగం సన్నద్ధమవుతోంది. పంటల దిగుబడికి అనుగుణంగా కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు చేపట్టింది. సన్న, దొడ్డు రకం ధాన్యం కొను గోళ్లలో ఇబ్బందులు తలెత్తకుండా వేరు వేరుగా కొనుగోలు చేసేలా అధికారులు కార్యచరణ రూపొం దిస్తున్నారు. మరో పది రోజుల్లో పంట చేతి కొచ్చే అవకాశం ఉన్నందున కొనుగోలు ప్రక్రియ చేపట్టేందుకు కసరత్తు చేస్తోంది ప్రధానంగా సన్నరకం అధికంగా వచ్చే కేంద్రాలను గుర్తించి అక్కడ తగిన ఏర్పాట్లు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఐకేపి , పిఏసిఎస్ , మెప్మా ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు.ధాన్యం వచ్చినా రాకపోయినా ఈ వారంలోనే కేంద్రాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం ఆదేశాల మేరకు ఏర్పాట్లు పూర్తి చేస్తున్నారు. అయితే ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా కేంద్రాలు ఇంకా మొదలు కాలేదు. వంద ఎకరాల కంటే ఎక్కువగా వరి సాగైనా గ్రామాల్లో అక్కడే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలనే ఆదేశాలు ఉన్నాయి. ఇందుకు అవసరమైన తూకాలు, సంచులు, తేమ నిర్ధారణ యంత్రాలు, టార్పాలిన్లు, వరి జల్లెడ పట్టే పరికరాలు అన్నింటిని సిద్ధం చేయాలని ప్రభుత్వం సూచించింది. సన్నరకంధాన్యానికి బోనస్ వర్తిం చనుండడంతో నిర్వాహకులు, మిల్లర్లు గోల్మాల్ చేయకుండా పకడ్బందీ చర్యలు తీసుకోనున్నారు. సన్నాలను గుర్తించేందుకు నాణ్యత పరిశీలించేందుకు డిజిటల్ డయల్ క్యాలిఫర్స్ ను పంపిణి చేయనున్నారు. వీటి ఆధారంగా ధాన్యం పొట్టు తీసి పొడువు, వెడల్పు , నిష్పత్తి లెక్కిస్తారు. గింజ పొడవు 6 మి.మీ కన్నా తక్కువగా ఉండాలి. వెడల్పు 2 మి.మీ కన్నా ఎక్కువ ఉండవద్దనే నిబంధన ఉంది. ఇలాంటి వాటిని సన్నరకం ధాన్యంగా గుర్తిస్తారు. అలాగే వడ్ల ను రైస్ మిల్లుకు తరలించే సమయంలో బస్తాలపై సన్నాలు అయితే ఎస్ అని దొడ్డు రకం అయతే డీ అని గుర్తులు ముద్రిస్తారని అధికారులు తెలిపారు. అదేవిధంగా కొనుగోలు కేంద్రాల్లో తాగునీటి సౌకర్యం, తాత్కాలికంగా మౌళిక వసతులు కల్పించాలని పేర్కొంది.

### 48 గంటల్లో డబ్బులు చెల్లింపుల...

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామి మేరకు సన్న రకం వరి ధ్యానం క్వింటాల్ కు రూ. 500 బోనస్ ఈసారి నుంచి అందించనుంది. సన్న రకానికి బోనస్ చెల్లిస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ వ్యాపారలు ధ్యానం కేంద్రాలకు రాకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సన్న రకం ధాన్యంలో దొడ్డు రకం కలపకుండా జాగ్రత్తలు తీసుకొనే విధంగా ఆదేశాలు జారీ చేశారు. కాలం కలిసి రావడంతో ఉమ్మడి జిల్లాలో ధాన్యం దిగుబడి గతేడాది కంటే ఎక్కువగా రానుంది. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే అన్లైన్ లో వివరాలు నమోదు చేసి 48 గంటల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు జమ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు మాత్రమే ధాన్యం తరలించాల్సి ఉంటుంది.. ఇతర రాష్ట్రాల నుంచి వరి ధాన్యం జిల్లాలకు రాకుండా పోలీస్, రవాణా శాఖ అధికారులు పటిష్టమైన నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

## సమీకృత గురుకుల పాఠశాలకు భూమిని పరిశీలించిన కలెక్టర్

పరకాల ,అక్టోబర్ 15, మేజర్ న్యూస్: పరకాల మండలం రాజి పేట వద్ద సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం గుర్తించిన ప్రభుత్వ భూమిని జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య మంగళవారం అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణం కోసం అధికారులు 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించగా ఆ స్థలాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ భూమికి సంబంధించిన వివరాలను ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్ లను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సమీకృత గురుకుల పాఠశాల స్థలంతో పాటు రహదారి, ఇతర సౌకర్యాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మీడియాతో మాట్లాడుతూ యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్స్ మంజూరయ్యాయని





, ఇందులో పరకాల నియోజకవర్గంలో పరకాల మండలానికి ఒక స్కూలును ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు. ఈ సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి 19 ఎకరాల 34 గుంటల ప్రభుత్వ భూమిని గుర్తించినట్లు పేర్కొన్నారు. సమీకృత గురుకుల పాఠశాల నిర్మాణానికి గుర్తించిన ప్రభుత్వ భూమికి నిర్ణయించిన హద్దులను పరిశీలించినట్లు తెలిపారు. త్వరలోనే రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చేతుల మీదుగా సమీకృత గురుకుల పాఠశాల ఏర్పాటుకు నిర్మాణ పనుల ప్రారంభోత్సవం జరగనుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఈఈ సురేష్ బాబు, పరకాల మున్సిపల్ కమిషనర్ నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు నిజాయితీతో సేవ చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

దామెర సూర్య(మేజర్ న్యూస్): పోలీస్ స్టేషన్ వచ్చే బాధితులకు నిజాయితీగా సేవలను అందించాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా పోలీస్ స్టేషన్ అధికారులకు, స్టేషన్ సిబ్బందికి సూచించారు.వార్షిక పోలీస్ స్టేషన్ల తనిఖీల్లో భాగంగా మంగళవారం దామెర పోలీస్ స్టేషన్ తనిఖీ చేశారు.ఈతనిఖీల్లో పోలీస్ స్టేషన్ చేరుకున్న పోలీస్ కమిషనర్ కు అధికారులు పూల మొక్కను అందజేసి స్వాగతం పలికారు.అనంతరం పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ లో విధులు నిర్వహించే సిబ్బంది కిట్ ఆర్టికల్స్ పరిశీంచారు. పిదప స్టేషన్ పరిసరాలు, సిసికెమెరాల,సన్నిహిత సిబ్బంది పనితీరును పరిశీలించడంతో పాటు పెండింగ్ లో తీవ్రమైన నేరాల సి.డి ఫైల్స్ మరియు స్థిరాస్తి చోరీలు, ఐటీ కేసుల ప్రస్తుత స్థితిగతులపై పోలీస్ కమిషనర్ రికార్డులనుతనిఖీ చేశారు.ఈ సందర్బంగా మాట్లాడుతూ దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం చేయకూడదని ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని . నిజాయితీతో ప్రజలకు సేవలందించాలని, స్టేషన్ పరిధిలో నిరంతర ముందస్తు సమాచారాన్ని సేకరించడంతో పాటు పోలీస్ స్టేషన్ పరిధిలో తిరిగే అనుమానితుల సమాచారాన్ని సేకరించాలని కష్టంలో పోలీస్ స్టేషన్ కు వచ్చే బాధితులకు పోలీసులు నమ్మకం కలిగించాలని, అదేవిధంగా ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తౌచాలని ఇచ్చే ఫిర్యాదులపై తక్షణమే స్పందించాలని పోలీస్ కమిషనర్ స్టేషన్ అధికారులకు సిబ్బందికి సూచించారు.అనంతరం పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా స్టేషన్ ఆవరణలో మొక్కలను నాటారు.ఈ తనిఖీలో ఈస్ట్ జోన్ డీసీపీ రవీందర్, పరకాల ఏసీపీ కిషోర్ కుమార్,సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ రంజిత్ కుమార్, ఎస్.ఐ కొంక అశోక్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది వున్నారు.



# ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల తక్షణ ఏర్పాట్లకు చర్యలు





## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య ఆత్మకూర్ జడ్పీహెచ్ఎస్ పాఠశాల ఆకస్మికతనిఖీ

ఆత్మకూరు అక్టోబర్ 15 ,(సూర్య న్యూస్):ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తాగునీటి సౌకర్యం కల్పించడంతో పాటు టాయిలెట్ల మరమ్మతు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రం తో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ పరిశీలించారు. విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలలకు పంపిణీ చేయాల్సిన పాఠ్యపుస్తకాల గురించి కలెక్టర్ ఎంఈఓ విజయ్ కుమార్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జడ్పీ ఉన్నత పాఠశాలలో తాగునీరు, టాయిలెట్స్, మధ్యాహ్న భోజనాన్ని కలెక్టర్ పరిశీలించారు. వాటి గురించిన వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఆధ్వర్యంలో తాగునీరు, టాయిలెట్స్ మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేయాలని ఎంఈఓ, ప్రధానోపాధ్యాయులకు సూచించారు. వాటి పనులను మొదలుపెట్టి త్వరగా పూర్తిచేసేందుకు చర్యలు చేపట్టాలన్నారు.



పాఠశాల విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతతో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జగన్మోహన్ రెడ్డి, ఎంపీడీవో శ్రీనివాస్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నిర్మల కుమారి , ఎంఈఓ విజయ్ కుమార్,ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

# అల్లం బాలిరెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన గ్రామస్తులు



గీసుగొండ అక్టోబర్ 15 మేజర్ న్యూస్(సూర్య)మరియపురం గ్రామ మాజీ సర్పంచ్ అల్లం బాలిరెడ్డి ఈనెల 17,18 వ తేదీన తిరుపతిలో జరిగే పంచాయతీరాజ్ సదస్సు లో రాజీవ్ గాంధీ గ్రామ స్వరాజ్ ఉత్తమ సర్పంచ్ జాతీయ అవార్డు అందుకోనున్న సందర్భంగా గ్రామస్తులు,మహిళలు ఆయనకు శుభాకాంక్షలు తెలిపి సన్మానం చేశారు.బాలరాజు, మోహన్, జితేందర్ ,విజయ, స్వాతి పాల్గొన్నారు.

# విద్యార్థిని సన్మానించిన బిట్స్ యాజమాన్యం



నర్సంపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): మండలంలోని బాలాజీ ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన మెకానికల్ ఇంజనీరింగ్ విభాగంలో సహాయ ఆచార్యులు ఆకారపు శరత్, ఎన్ఐటి మిజోరంలో పిహెచ్ డి పరిశోధన గ్రంథం టూ-స్ట్రోక్ పెట్రోల్ ఇంజిన్లో పనితీరు మెరుగుదల, ఉద్గార తగ్గింపు కోసం ట్విన్ స్పార్క్ ప్లగ్ టెక్నాలజీ యొక్క ప్రయోగాత్మక అంచనా ఆచార్యుడు డాక్టర్. బిదేశ్ రాయ్ పర్యవేక్షణలో పూర్తి చేశారు. దీని నుండి ఇంజిన్ పనితీరు మెరుగుపడుతుందని , కార్బన్ ఉద్గారాలను తగ్గించవచ్చని నిరూపించబడింది. ఈ సందర్భంగా బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డా.ఎ. రాజేంద్రప్రసాద్, ప్రిన్సిపాల్ డా. విఎస్ హరిహరన్, నారాయణ, సురేష్, ఫణింద్ర, నరేష్,రాధాకృష్ణ పలువురు అభినందించారు.

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

## చిత్రలేఖనం మరియు ఉపన్యాస పోటీల్లో విద్యార్థులకు బహుమతులు

ఖానాపూరం అక్టోబర్ 15,సూర్య మేజర్ న్యూస్ : ఖానాపూరం మండలంలో బుధరావుపేట ఆదర్శ పాఠశాలలో అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రిన్సిపాల్ పెర్క సునీత మరియు ఉపాధ్యాయ బృందం అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రిన్సిపాల్ సునీత మాట్లాడుతూ అబ్దుల్ కలాం దేశం గర్వించదగ్గ శాస్త్రవేత్త అని, అత్యంత కింది స్థాయి నుండి అత్యున్నతమైన రాష్ట్రపతి స్థాయి





వరకు ఎదిగిన గొప్ప వ్యక్తి అని అన్నారు. విద్యార్థులు కలాం జీవితం నుండి స్ఫూర్తిని పొందాలని తల్లిదండ్రులకు మరియు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. చిత్రలేఖనం మరియు ఉపన్యాస పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కాసుల రవికుమార్ శ్రీధర్ మల్లికార్జున్ రాజేంద్రప్రసాద్ విగ్నేశ్వర్ రాజేందర్, రాజ్ కుమార్ నర్సయ్య చారి వేణు జేవియర్ పద్మావతి స్రవంతి సయారా నిర్మల మాధవి విష్ణు వ్యాయామ ఉపాధ్యాయురాలు సుజాత తదితరులు పాల్గొన్నారు.

# చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యం: డాక్టర్ మౌనిక

కాటారం, అక్టోబర్ 15, మేజర్ సూర్య న్యూస్: చేతుల పరిశుభ్రతతో ఆరోగ్యంగా ఉంటామని కాటారం మండల వైద్యాధికారి మంతెన మౌనిక అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం హ్యాండ్ వాష్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మౌనిక మాట్లాడుతూ మనం ఆరోగ్యంగా ఉండాలంటే ముందు మన చేతులు శుభ్రంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. చేతులు శుభ్రంగా లేకపోతే దానికి ఉండే క్రిములు, బ్యాక్టీరియా వైరస్లో మనం తీసుకున్న ఆహారం ద్వారా మన శరీరంలోకి వెళ్తాయని అన్నారు. దీని కారణంగా తీవ్ర ఆరోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. చేతులు కడుక్కోవడం అంటే కేవలం వ్యక్తిగత పరిశుభ్రత మాత్రమే కాదు అని అది సమాజం మొత్తం ఆరోగ్యాన్ని కాపాడే ముఖ్యమైన చర్య అని ఈ సందర్భంగా వారు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎల్.హెచ్.పి గీత, సి హెచ్ ఓ నిర్మల, ఏఎన్ఎం విజయలక్ష్మి, ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ ఏఈగా సృజన్



చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావు పేట మండల పంచాయతీరాజ్ ఏఈగా సృజన్ బాధ్యతలు తీసుకున్నారు. ఇటీవల ప్రభుత్వం నూతనంగా నియమించిన ఫలితాలలో పంచాయతీరాజ్ విభాగంలో ఏఈగా ఉద్యోగం సాధించి ఈనెల 6వ తేదీన హైదరాబాద్ లోని శిల్పారామంలో ఆర్డర్ కాపీని తీసుకున్నారు. పంచాయతీ రాజ్ విభాగంలో చెన్నారావుపేట మండల ఏఈగా బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

## మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా రణధీర్



చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా రణధీర్ బాధ్యతలను స్వీకరించారు. ఇక్కడ గత కొద్ది సంవత్సరాలుగా మిషన్ భగీరథ ఇంట్రా ఏఈగా పనిచేసిన మంగీలాల్ దుగ్గొండి మండలానికి బదిలీ అయ్యారు.ఆయన స్థానంలో ఇటీవల ప్రభుత్వం నూతనంగా నియమించిన ఫలితాలలో మిషన్ భగీరథ విభాగంలో ఏఈగా ఉద్యోగం సాధించి ఈనెల 6 వ తేదీన హైదరాబాద్ లోని శిల్పారామంలో ఆర్డర్ కాపీని తీసుకున్నారు. మిషన్ భగీరథ చెన్నారావుపేట మండల ఇంట్రా ఏఈగా బాధ్యతలు తీసుకున్నట్లు ఆయన తెలిపారు.

### పాఠశాల భవనాన్ని కూల్చివేసిన

## ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరణ్



కాటారం, అక్టోబర్ 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలం చిదినేపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో గల తరగతి గది భవనాలను ఎలాంటి అనుమతులు లేకుండా పాఠశాల ప్రిన్సిపాల్, కాంట్రాక్టర్ ఇష్టానుసారంగా కూల్చివేశారని, వారిపై శాఖ పర్యమైన చర్యలు తీసుకోవాలని ఎస్.ఎఫ్.ఐ జిల్లా అధ్యక్షుడు బొడ్డు స్మరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం పాఠశాలను సందర్శించి అక్కడ ఉన్న గ్రామస్తులతో వాస్తవ పరిస్థితులను అధ్యయనం చేశారు. చిదినేపల్లి పాఠశాల ప్రధానోపాధ్యాయులు, కాంట్రాక్టర్లు కలిసి భవనం కూల్చివేతకు పాల్పడ్డారని, జిల్లా కలెక్టర్ ను, జిల్లా విద్యాశాఖ అధికారి నుంచి ముందస్తు అనుమతులు లేకుండా భవనాన్ని ఎలా కూల్చివేస్తారని ఆయన ప్రశ్నించారు. శిథిలావస్థకు చేరుకున్నప్పటికీ ప్రభుత్వ భవనాలను కూల్చాలంటే సంబంధిత శాఖ అధికారుల సమగ్ర సమాచార నివేదిక మేరకు మాత్రమే చర్యలు చేపట్టాల్సి ఉండగా ఎలాంటి ముందస్తు అనుమతులు లేకుండా భవనాన్ని కూల్చడం చట్ట విరుద్ధ చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వ పాఠశాల కు సంబంధించిన విలువైన కలప సామాగ్రిని తీసుకెళ్లిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సదరు కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి సమైక్య జిల్లా అధ్యక్షులు బొడ్డు స్మరన్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## పనులు చేస్తిమీ బిల్లులు రావాయే

### తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేని పరిస్థితి

### ఆందోళన చెందుతున్న మాజీ సర్పంచులు



స్టేషన్ ఘనపూర్, అక్టోబర్ 15,మేజర్ న్యూస్(సూర్య): జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ మండలంలోని అన్ని గ్రామాల మాజీ సర్పంచులు తమ గ్రామాల్లో చేసిన ఎన్ఆర్ఈజిఎస్ పనులకు బిల్లులు రాక అప్పుల పాలై వడ్డీలు కట్టలేక నానా అవస్థలు పడుతున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు తమ వెంట పడి గ్రామాల్లో పనులు పూర్తి చేయించుకున్నారు.ఇప్పుడు బిల్లుల గురుంచి అడిగితే అవి ప్రభుత్వ పరిధిలో ఉన్నాయని ఎప్పుడు విడుదల చేస్తే అప్పుడు బిల్లులు వస్తాయని చెప్పడం జరుగుతుందన్నారు.త్వరగా బిల్లులు విడుదలవుతాయనే ఆలోచనతోగ్రామాభివృద్ధి కొరకు అప్పులు చేసి గ్రామంలో అభివృద్ధి పనులను పూర్తి చేస్తే బిల్లులు రాక పాయే అప్పులు పెరిగిపాయేఅని మాజీ సర్పంచులు ఆందోళన చెందుతున్నారు.కావున ప్రభుత్వాలు వెంటనే స్పందించి తమకు పెండింగులో ఉన్నటువంటి బిల్లులను మంజూరు చేయించి తమను ఆదుకోవాలని మాజీ సర్పంచులు వేడుకుంటున్నారు. బిల్లులు చేసి పంపించడం జరిగిందిమాజీ సర్పంచులు చేసిన ఎన్ఆర్ఈజీ ఎస్ పనులకు సంబంధించిన బిల్లులు చేసి పంపించడం జరిగిందని పీఆర్ డిఈఈ రాజగోపాల్ రావు తెలిపారు.వాస్తవానికి వారికి బిల్లులు రాక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.బిల్లులు మంజూరు చేయడం ప్రభుత్వ పరిధిలో ఉందన్నారు.అలాగె స్టేషన్ ఘనపూర్ జాతీయ రహదారి వద్ద నుంచితాటికొండ గ్రామానికి దాదాపు 18 కిలోమీటర్ల వరకు రోడ్డును రెన్యూవల్,వైడనింగ్ కు 19 కోట్ల నిధుల ఎష్టిమేషన్ వేసి ప్రపోజల్ పంపించడం జరిగిందని పీఆర్ డీఈఈ తెలియజేశారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): మండల కేంద్రంలోని సిద్ధార్థ హై స్కూల్ లో మాజీ రాష్ట్రపతి, శాస్త్రవేత్త దివంగత అబ్దుల్ కలాం జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సిద్దార్థ విద్యాసంస్థల చైర్మన్ కంది గోపాల్ రెడ్డి అబ్దుల్ కలాం చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ అండెం కరుణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు జగదీష్, వేణు, గణేష్, రాజు, నవీన్, రమేష్, కృష్ణమోహన్, బాలరాజు, కోటేశ్వర్, బద్రు, కుమారస్వామి, పరమేశ్వర్, శ్రీను, వెంకటేశ్వర్లు, వీరాచారి, కళ్యాణ్, విష్ణు, కవిత, స్వప్న, రమాదేవి, శైలజ, జ్యోతి, దివ్య, గౌతమి, గీత, దివ్య జ్యోతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్క్రాప్ మెటీరియల్ కు వేలంపాట

### అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి

చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): మం డలంలోని అమీనాబాద్ మోడల్ స్కూల్ లో స్క్రాప్ మెటీరి యల్ కు వేలంపాట నిర్వహిస్తున్నట్లు అమీనాబాద్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ జ్యోతి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ నాంపల్లి శిరీషలు మంగళవారం తెలిపారు. ఈనెల 17న గురువారం ఉదయం 10 గంటలకు పాఠశాల ఆవరణలో స్క్రాప్ మెటీరియల్ కు వేలంపాట నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు.

## పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసినవారిని శిక్షించాలి



చిట్యాల, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: మహాత్మా జ్యోతిరావు పూలే విగ్రహాన్ని ధ్వంసం చేసిన దుండగులను అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని అంబేద్కర్ యువజన సంఘం జిల్లా సాంస్కృతిక కార్యదర్శి జన్నే యుగేందర్ డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా జన్నే యుగేందర్ మాట్లాడుతూ వరంగల్ జిల్లా దేశాయి పేటలో మహాత్మా జ్యోతి రావు పూలే విగ్రహాన్ని గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం సిగ్గు చేటన్నారు. మహనీయుల విగ్రహలను గతంలో ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించక పోవడం వల్ల ఈ సంఘటన జరిగిందని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే దుండగులను గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సరిగొమ్ముల రాజేందర్ గోల్కొండ సురేష్, బొడ్డు ప్రభాకర్, కనకం తిరుపతి, బొట్ల ఆనందం నేరెళ్ళ సమ్మయ్య, రమేష్, రవి, పోషయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలి

### ఎంపీడీవో శ్రీనివాస్ రావు

నర్సంపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య):మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో పూర్తిస్థాయి సబ్సిడీతో అందిస్తున్న పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నర్సంపేట మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ రావు కోరారు. మండలంలోని రాజేశ్వర్ రావుపల్లె గ్రామపంచాయతీ శివారు రాంనగర్ గ్రామంలో మంగళవారం గ్రామీణ ఉపాధిహామీ పథకం పనుల పై అవగాహన సదస్సు పంచాయతీ కార్యదర్శి రజియా అధ్యక్షతన నిర్వహించారు. 2025 – 2026 సంవత్సరం గాను గ్రామ పంచాయితీ పరిధిలో అవసరమయ్యే పలు రకాల పనులనుగుర్తించారు. ఈజీఎస్ పథకంలో అమలవుతున్న 266 పనుల పట్ల ఉపయోగాలు వాటి వల్ల





లాభాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా హాజరైన ఎంపీడీవో శ్రీనివాస్ రావు మాట్లాడుతూ ఈజీఎస్ పథకంలో అమలవుతున్న రైతు పథకాలైన మునగా, నిమ్మ, డ్రాగన్ ఫ్రూట్ తోటలు అలాగే మట్టి కుంటలు, ఫామ్ ఫౌండ్స్, చేపల పెంపకం, మట్టికట్ట, కొత్తబావులు, నీటి కుంటలు, సరిహద్దు కందకాలు, నాడెం కంపోస్టు, పండ్ల తోటలు, ఫామ్ ఆయిల్ తోటలు, కొబ్బరి తోటలు, పశువుల పాక గొర్రెల షెడ్లు, కోళ్ల షెడ్లు లను ఉపయోగించుకోవడానికి అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ టెక్నికల్ అసిస్టెంట్ వెంకటేశ్వర్లు, మండలంలోని చంద్రయ్యపల్లి, మహేశ్వరం, కమ్మపల్లి గ్రామ పంచాయతీల ఫీల్ అసిస్టెంట్లు మాటేటి శ్రీను, సురేందర్, శ్రీనివాస్, పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# దశాబ్దాల కాలంగా ముదిరాజ్ కు అన్యాయం

**కుల గణనలో ముదిరాజు మత్స్య వృత్తిని ప్రత్యేకంగా నమోదు చేయించుకోవాలి**

**సంఖ్యా పరంగా ముదిరాజ్ లకు ప్రభుత్వ పదవులు ఇవ్వాలి**

**ముదిరాజ్ లను బీసీ డి నుండి బీసీ ఏలో మార్చాలి**

**మత్స్య వృత్తి చేపట్టిన ముదిరాజ్‌లకు ప్రభుత్వం సబ్సీడీలు అందించాలి**

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్**



మరిపెడ,అక్టోబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):రాష్ట్ర ప్రభుత్వం బీసీ కుల గణన మొదలుపెట్టినందున రాష్ట్రంలోని ముదిరాజ్ అందరూ తమ పేర్లను విధిగా నమోదు చేయించుకోవాలని, పేరు చివరన ముదిరాజ్ అని పదం చేర్చి ముందుకు పోవల్సిన అవసరం ఉందని తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర అధ్యక్షులు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ డాక్టర్ బండా ప్రకాష్ ముదిరాజ్ పిలుపునిచ్చారు. మంగళవారం మరిపెడ మండల కేంద్రం లోని అర్ అండ్ బి అతిధి గృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం బీసీ గణన చేయడం సాహసోపేతం, శుభపరిణామమని దీనిని స్వాగతిస్తున్నట్లు తెలిపారు. జనాభాకు అనుగుణంగా పదవులు లేక అట్టడుగు వర్గాలు రోజురోజుకు అట్టడుగుకు పోకుంటూ, సంపద వర్గాలు మరింత సంపద పెంచుకుంటూ పోతున్నారే తప్పా ఆర్థిక విధానాలతోని ఆర్థిక వనరులను ఉపయోగించుకుని అట్టడుగు స్థాయిలో ఉన్న వెనకబడిన వర్గాలను ముందుకు తీసుకుపోవడానికి బీసీ కుల గణన ఉపయోగపడుతుండన్నారు. తెలంగాణ రాష్ట్రంలో వెనుకబడిన వర్గాలలో అత్యధిక శాతం ఉన్న ముదిరాజ్ లకు దశాబ్దాల కాలంగా అన్యాయం జరుగుతుందన్నారు.జనాభా అనుగుణంగా పదవులు రాకా పార్టీ పరమైన,ప్రజా ప్రాతినిధ్యం వహించే పదవులు పొందక ముదిరాజ్ లు రోజురోజుకు ఇబ్బందుల పాలవుతున్నారని అన్నారు. జనాభా సేకరణలో అన్ని జిల్లాల అధ్యక్షులు, మండలాల అధ్యక్షులు గ్రామ స్థాయి వరకు కుల గణనలో పాల్గొని ముదిరాజ్ లలో చైతన్యం తీసుకువచ్చి తమ పేర్లను నమోదు చేసుకునే విధంగా తీవ్రంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఉన్న ముదిరాజ్ ల సంఖ్య బయటికొచ్చే విధంగా గ్రామ స్థాయి నుంచి రాష్ట్ర వరకు తెలంగాణ ముదిరాజ్ మహాసభ నాయకులు, రాష్ట్ర,జిల్లా,మండలాల కార్యవర్గం పని చేయాలని పిలుపునిచ్చారు. కులగణనలో ముదిరాజ్ లు చేపట్టే వృత్తికి సంబంధించింది స్పష్టంగా మత్స్యకారులుగా నమోదు చేయించుకొని రాష్టంలో ముదిరాజ్ ల మత్స్యకార్మిక సంఖ్య చూపించే విధంగా ముదిరాజ్ కృతనిశ్చయంతో ముందుకు సాగాలన్నారు.కుల గణనలో మత్స్య వృత్తిని ముదిరాజ్ లు ప్రత్యేకంగా రాయించుకోవల్సిన అవసరం ఏర్పడిందన్నారు. రాష్టంలో 5 వేల పైచిలుకు ఉన్న మత్స్యపారిశ్రామిక సంఘాలలో 4500 మత్స్య పారిశ్రామిక సహకార సంఘాలకు అధ్యక్షులు ఉన్నారని,మత్స్య కార్మికులలో 90 శాతం ముదిరాజులే ఉన్నందున బీసీ గణన ముందు,గణన తర్వాతనైనా సంఖ్యకు అనుగుణంగా ముదిరాజ్ లకు రాష్ట్ర ప్రభుత్వ పదవులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.గత ప్రభుత్వం మత్స్య వృట్టి చేపట్టిన వారికి అనేక సబ్సిడీలు అందించిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా సబ్సిడీలు అందించాలని కోరారు.ముదిరాజ్ లు బిసి డిలో ఉండటం వలన ఉద్యోగ,విద్య పరంగా దూరంగా ఉండి విద్య, ఉద్యోగాలకు నోచుకోక అనేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.వెంటనే బీసీ కమిషన్ ముదిరాజ్ లను బిసి డి నుండి బిసి ఏలోకి మార్చే ప్రక్రియను చేపట్టవలసిన అవసరం ఉండన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులు గొడుగు శ్రీనివాస్,జిల్లా మత్స్య పారిశ్రామిక సహకారసంఘం చీఫ్ ప్రమోటర్ కొత్తూరు రమేష్ ముదిరాజ్,ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం ముదిరాజ్, పెద్ది సైదులు ముదిరాజ్,మరిపెడ మండల అధ్యక్షులు బయ్య ఉపేందర్,ముదిరాజ్, దంతాలపల్లి కార్యదర్శి సాడు రాములు ముదిరాజ్,జిల్లా ప్రమోటర్ చెన్నబోయిన ఆంజనేయులు ముదిరాజ్, జిల్లా యూత్ ఉపాధ్యక్షులు గంగరబోయిన రమేష్ ముదిరాజ్,మారబోయిన కేశవ్ ముదిరాజ్, గొడుగు'వెంకన్న ముదిరాజ్, ప్రసాద్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బంది సమస్యల పరిష్కారంకై ప్రత్యేక విభాగం

### వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా



వరంగల్ క్రైం, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం పోలీస్ కమిషనరేట్ కార్యాలయములో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేస్తునట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా తెలిపారు. ఇటీవల కాలంలో వరంగల్ పోలీస్ సిబ్బంది వ్యక్తిగత సమ స్యలతో పాటు, శాఖపరమైన సమస్యలతో బాధపడుతున్నట్లుగా వరంగల్ పోలీస్ కమిషనర్ దృష్టి రావడంతో సిబ్బంది సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని వారి సమస్యలను పరిష్కరించేందుకు పోలీస్ కంట్రోల్ రూంలో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. కంట్రోల్ రూంకు చెందిన మహిళా ఏఎస్ఐ జ్యోతి ప్రియాంకను నోడల్ అధికారిగా నియమించడం జరిగిందన్నారు. ఇకపై పోలీస్ సిబ్బంది తమ వ్యక్తిగతం కాని శాఖ పరమైన సమస్యలు ఉంటే నోడల్ అధికారి ఫోన్ నంబర్ 948685494 ఫోన్ ద్వారా తమ ఫిర్యాదులు, సమస్యలను తెలుపాలని కోరారు. ఈ విధంగా వచ్చిన ఫిర్యాదులను సదరు నోడల్ అధికారి పోలీస్ కమిషనర్ దృష్టికి తీసుక వెళ్లి సమస్య పరిష్కారం కొరకు తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఇకపై పోలీస్ సిబ్బంది కేవలం ప్రతి శనివారం రోజున మాత్రమే పోలీస్ కమిషనరేట్ కు రావల్సి ఉంటుందని తెలిపారు. కలిసేందుకు వచ్చే సిబ్బందికి స్టేషన్ అధికారులు తప్పని సరిగా అనుమతి ఉంటుందని అధికారులకు ఉత్తర్వులు జారీ చేశారు.



## అద్దె డబ్బుల కోసం గురుకుల పాఠశాలకు తాళం

వరంగల్ ప్రతినిధి అక్టోబర్15 మేజర్ న్యూస్(సూర్య): పిల్లలకు చదువు అందివ్వడం అనేది ప్రతి ఒక్కరి సామాజిక భాధ్యత అది మరిచిపోయి ఓ వ్యక్తి ఏకంగా ప్రభుత్వ గురుకుల స్కూల్ కు తాళం వేసిన సంఘటన నగరం లో చర్చనీయాంశంగా మారింది. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గురుకుల స్కూల్లకు సొంత భవనాలు లేక అద్దె భవనాల్లో నెట్టుకొస్తున్నాయి. వరంగల్ నగరంలోని ఉర్సు గుట్ట వద్ద ఉన్న మహాత్మ జ్యోతిరావు పూలే గురుకుల స్కూల్ అద్దె బకాయి చెల్లించడం లేదని భవన యజమాని మంగళవారం ఉదయం స్కూల్ గేట్ కు తాళం వేయడంతో యజమాని తీరుపై పలువురు మండిపడుతున్నారు. ప్రభుత్వం నుండి రావాల్సిన సొమ్ము ఆలస్యం అయితే స్కూల్ కు తాళం వేయడం కరెక్ట్ కాదని సామాజిక వేత్తలు, మేధావులు, నగర ప్రజలు విచారం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం అద్దె సొమ్మును ఏదో సమయంలో ఇస్తదని తెలిసి కూడ పిల్లల భవిష్యత్తుపై ప్రభావం చూపెట్టే దుస్థితి తీసుకురావడం సరైన పని కాదని నగర ప్రజలు అంటున్నారు. గతంలో ఇచ్చిన అద్దె సొమ్మును జేబులు నింపుకొని ఇప్పుడు రాలేదని రాద్ధాంతం చేస్తే ఏలా అని పిల్లల తల్లిదండ్రులు, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

### అద్దె సొమ్ము ఇవ్వకుంటే నా పరిస్థితి ఏంటి

కొన్ని నెలల తరబడి అద్దె బకాయిలు చెల్లిచాలని పై అధికారులను కలిసి మొరపెట్టుకున్న పట్టించుకోవడం లేదని తెలిపారు. గత నెలలో 20తారీకున సంబంధిత ఉన్నత అధికారులను కలిసి తమ సమస్యలను పరిష్కరించాలని వినతి పత్రం ఇచ్చిన పట్టించుకోవడం లేదని అన్నారు. దానితో ఏం చేయలేని పరిస్థితుల లో అద్దె కోసం డిమాండ్ చేస్తూ గురుకుల భవనానికి తాళం వేయడం జరిగిందని భాదిత భవనం యజమాని తెలిపారు.

### గేట్ బయట నిలబడ్డ ఉపాధ్యాయులు

గురుకుల స్కూల్ కు తాళం వేయడంతో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిబ్బంది గేట్ బయట నిలబడడంతో సామాజిక వేత్తలు, మేదావులు ప్రజలు విచారం వ్యక్తం చేస్తూ ప్రభుత్వం ఇలాంటి సంఘటన పునరావృతం కాకుండా నిర్ణయాలు తీసుకొని పిల్లల భవిష్యత్తు కు ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా చూసుకోవాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

## పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలి

### హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పూర్తి చేయాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లాలో పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి సిసిఐ, వ్యవసాయ, మార్కెటింగ్, తూనికలు, కొలతలు, పోలీస్, రవాణా, తదితర శాఖల అధికారులతో పాటు జిన్నింగ్ మిల్లుల యజమానులతో సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో ఎంతమంది పత్తి రైతులు ఉన్నారు, ఎంత విస్తీర్ణంలో పత్తి సాగు అయ్యింది, గతంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తయా, ఆయా శాఖలు సమన్వయంతో కొనుగోలు ప్రక్రియ, తదితర వివరాలను ఆయా శాఖల అధికారులను కలెక్టర్ అడిగి తెలుసు కున్నారు. రైతుల నుండి జిన్నింగ్ మిల్లులకు పత్తి వస్తుందని, కానీ వస్తున్న పత్తిలో తేమశాతం ఎక్కువగా ఉంటుందని, నవంబర్ మొదటి వారంలో నుండి అయితే రైతుల నుండి అధిక శాతం పత్తి వస్తుందని జిన్నింగ్ మిల్లుల యజమానులు తెలిపారు. అనంతరం కలెక్టర్ పి. ప్రావీణ్య మాట్లాడుతూ జిల్లాలో ఈనెల మూడో వారం నుండి పత్తి కొనుగోలు ప్రక్రియను ప్రారంభించాలన్నారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి సందేహాల నివృతి కోసం టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉండాలన్నారు. పత్తి కొనుగోళ్లకు సంబంధించి పత్తి కొనుగోలు ఎప్పటి నుండి ఎప్పటి వరకు చేపట్టే సమయం వివరాలను తెలిపేలా కరపత్రాల ద్వారా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. పత్తి విక్రయించిన రైతులు బ్యాంకు ఖాతాలకు అనుసంధానమైన తమ ఆధార్ కార్డును ఏఈఓలు సేకరించే విధంగా చూడాలని వ్యవసాయ శాఖ జేడీ రవీందర్ సింగ్ కు సూచించారు. పత్తి కొనుగోలు ప్రక్రియకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించాలని తెలియజేశారు. జిన్నింగ్ మిల్లుల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని యజమానులకు సూచించారు. పత్తి కొనుగోలుకు సంబంధించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని తెలిపారు. వర్షాలు పడుతున్నందున ఎక్కడ కూడా ఇబ్బందులు లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి అనురాధ, సీసీఐ వరంగల్ మేనేజర్ జితేందర్, ఎంవీఐ వేణుగోపాల్, ఇతర శాఖల అధికారులు, జిన్నింగ్ మిల్లుల యజమానులు తదితరులు పాల్గొన్నారు.

# రామప్ప ఖ్యాతిని ప్రపంచ నలుమూలలా చాటి చెప్పాలి

### ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం
### ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా సేవ చేయాలి
### రామప్ప వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 కార్యక్రమం ప్రారంభం
### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

వెంకటాపూర్ (రామప్ప) అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ, ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు. మంగళవారం వెంకటపూర్ మండలం పాలంపేట లోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో వరల్ హెరిటేజ్ సైట్ రామప్ప లో మూడవ వరల్ హెరిటేజ్ వాలంటీర్ 2024 ట్రైనింగ్ ప్రోగ్రామ్, యువ టూరిజం క్లబ్ ట్రైనింగ్ ప్రోగ్రామ్ 2024 ను జిల్లా కలెక్టర్ దివాకర టి. ఎస్. జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ 2024 – వర్కింగ్ ఆన్ ది ఫ్యూచర్' అనే థీమ్తో వరల్ హెరిటేజ్ వాలంటీర్స్ (డబ్ల్యూహెచ్వి) 2024 ను ఈరోజు 15 అక్టోబర్ 2024 నుండి 26 అక్టోబర్ 2024 వరకు నిర్వహించడం జరుగు తుందని ఈ సందర్భంగా వారు అన్నారు.ప్రపంచ వారసత్వ సంరక్షణ కోసం స్వచ్ఛందంగా సేవ చేయడం ఒక ప్రత్యేకమైన అనుభవమని అన్నారు. డబ్ల్యూ హెచ్ వి లో మాతో చేరండి. అనే నినాదంతో ముందుకు వెళ్లాలని తెలిపారు. ఈ కార్యక్రమం కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ నిర్వహిస్తున్నదనీ, 40 మంది వాలంటీర్స్ దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి యువ టూరిజం క్లబ్స్ తెలంగాణ స్టేట్ లోని వివిధ కాలేజీల నుండి 40 మంది స్టూడెంట్స్ మొత్తంగా 80 మంది వాలంటీర్స్ పాల్గొనడం జరుతుందని తెలిపారు.చరిత్ర సాంస్కృతి సాంప్రదాయాలు పర్యాటకం కాకతీయుల చరిత్ర కాకతీయుల కన్స్ట్రక్షన్ టెక్నాలజీ







ఇతర అంశాలపై లెక్చర్స్, ఫీల్ ట్రిప్స్ ఉంటాయని, తెలంగాణ పర్యాటక శాఖ తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నిర్వహించడం జరుగుతుందని అన్నారు.ట్రైనింగ్ అనేది ప్రతి ఒక్కరికి చాలా ముఖ్యమైనదని, ట్రైనింగ్ లో దేశంలోని వివిధ యూనివర్సిటీల ప్రొఫెసర్ ద్వారా వివిధ సబ్జెక్టుల మీద క్లాసు నిర్వహించడం జరుగుతూ ఫీల్ ట్రిప్ లో కూడా చరిత్ర సాంస్కృతి సంప్రదాయాలు టెక్నాలజీ గురించి ఫీల్ ట్రిప్ లో ఎక్స్ప్లెయిన్ చేయడం జరుగుతుందని, ఇది ఒక మంచి ఎన్లైట్మెంట్ గా వాలంటీర్స్ కి ఉపయోగపడుతుందని, స్టూడెంట్స్ ఏ సబ్జెక్టులు చదివినా కూడా చరిత్ర అనేది కంపల్సరీ ఏ సబ్జెక్టు వారికైనా అవసరం ఉంటుందనీ తెలుసుకోవడం చాలా ముఖ్యమైన దిగా భావించాలని అన్నారు.అనంతరంప్రొఫెసర్ పాండు రంగారావు మాట్లాడుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ రామప్పని దినేష్కో తీసుకురావడానికి ఏ విధమైన ప్రయత్నాలు జరిగిన దని విషధీ కరించారు.కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ మెంబర్ శ్రీధర్ రావు మాట్లాడుతూ కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ పుట్టుక దాని విధివిధానాలు పని విధానం ఏ విధమైన పనులు చేశార అనే దానిమీద విషీకరించారు.జిల్లా టూరిజం అధికారి శివాజీ మాట్లాడుతూ యువ టూరిజం క్లబ్స్ ద్వారా స్టూడెంట్స్ కి పర్యాటక రంగం మీద ఎక్కువ ఆసక్తి కలుగుతూ వివిధ ప్రదర్శనలు ఇవ్వడం వలన విజ్ఞానం పొందవచ్చని అన్నారు.ములుగు డిగ్రీ కాలేజ్ హిస్టరీ లెక్చరర్ లత మాట్లాడుతూ హిస్టరీ స్టూడెంట్స్ కి ఇలాంటి కోర్సెస్ చాలా ఉపయోగపడతాయని అన్నారు. చివరగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ మాట్లాడుతూ యువ టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్ మినిస్ట్రీ ఆఫ్ టూరిజం గవర్నమెంట్ ఆఫ్ ఇండియా ద్వారా పరిచయం చేసి దేకో అపన దేశ్ అనే కార్యక్రమంలో భాగంగా మన చుట్టుపక్కల ప్రదేశాలను చూసి తర్వాత వేరే ప్రదేశాలకు చూడడానికి టూరిజం క్లబ్స్ అనే కాన్సెప్ట్




ద్వారా ప్రతి స్కూల్ కాలేజీ లో టూరిజం క్లబ్ క్రియేట్ చేసి పిల్లలకు పర్యాటకం చరిత్ర సంస్కృతి మీద అవగాహన కలిగే విధంగా ఈ క్లబ్స్ నిర్వహిస్తాయని అన్నారు. ఈ కార్యక్రమం నిర్వహించడానికి ఉపయోగపడిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో వెంకటాపూర్ రాజు, యోగ టీచర్ యోగి రాంబాబు, రామప్ప దేవాలయ టూరిస్ట్ గైడ్స్ విజయ్ వెంకటేష్ కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది, దేవాదాయ శాఖ సిబ్బంది, పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది శ్రావణ్, రంజిత్, దేశంలోని నలుమూల నుండి వచ్చిన వాలంటీర్స్ హైదరాబాద్ సిటీ కాలేజ్ స్టూడెంట్స్ వరంగల్ పింగిలి మహిళా కాలేజీ స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలో ఇస్త్రీ స్టూడెంట్స్, టూరిజం స్టూడెంట్స్ కాకతీయ యూనివర్సిటీలోని జియాలజి స్టూడెంట్స్ ములుగు డిగ్రీ కాలేజ్ స్టూడెంట్స్ తమిళనాడు నుండి ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ హైదరాబాద్ జెఎన్టియు ఆర్కిటెక్చర్ ఇంజనీరింగ్ స్టూడెంట్స్ తదితరులు పాల్గొన్నారు.




## టీచర్ ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకోండి




మొగుళ్ళపల్లి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ): మొగుళ్లపల్లి మండల మరియు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మొగుళ్లపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని . కే కిరణ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ నవంబర్ 6 తారీకు ఎమ్మెల్సీ ఓటర్ నమోదు చివరి తేదీ అని, ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విధిగా బాధ్యతగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, రాష్ట్ర శాఖ పిలుపు మేరకు రాష్ట్రస్థాయిలో అన్ని జిల్లా శాఖలు, మండల శాఖల ఆధ్వర్యంలో ఈ ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టామని, ఆన్లైన్లో గాని, ఆఫ్లైన్లో కానీ ఓటరు నమోదు చేసుకోవచ్చని, ఇట్టి ఓట్ల నమోదు కార్యక్రమానికి జిల్లాలోని అన్ని మండల శాఖ బాధ్యులు మీకు అందుబాటులో ఉంటూ సహకరిస్తారని జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ తెలిపారు.మొగుళ్ళపల్లి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు పింగిలి విజయపాల్ రెడ్డి మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఉపాధ్యాయుని కూడా ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఓటరుగా నమోదు చేపించడాన్ని బాధ్యతగా తీసుకుంటామని తెలుపుతూ, ఈ సందర్భంగా ప్రతి ఉపాధ్యాయుడు స్వచ్ఛందంగా ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పోలు నాగరాజు గడ్డం అనిల్ కుమార్ ,కృష్ణారెడ్డి,కుమారస్వామి,గొనెలా చందు,రాజయ్య, సురేందర్ తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణి ద్వారా ప్రజలకు మెరుగైన సేవలందించాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద

వరంగల్ ప్రతినిధి అక్టోబర్15 మేజర్ న్యూస్(సూర్య): ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రజలకు మరింత మెరుగైన సేవలందించుటకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా ఆదేశించారు.మంగళవారం జిల్లా కలెక్టరేట్ లో పౌర సరఫరాల శాఖ ఆద్వర్యంలో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ కమిటీ సమావేశంలో చర్చించిన అంశాలను తప్పక పాటించాలని కలెక్టర్ చెప్పారు.జిల్లాలోని 2 లక్షల 66 వేల 664 లబ్దిదారులకు 509 రేషన్ షాపులలోద్వారా ప్రతినెల నిత్యావసర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు సివిల్ సప్లైస్ జిల్లా మేనేజర్ తెలిపారు. జిల్లాలోని 919 అంగన్వాడి సెంటర్ల ద్వారా ఆరోగ్య లక్ష్మి పథకం క్రింద గర్భిణి బాలింతలకు పౌష్టికాహారం అందిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి వివరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా జిల్లాలో ప్రజలకు,అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం,నిత్యావసర సరుకులను పంపిణీ చేస్తున్నామన్నారు. ఆహార భద్రతా చట్టం ప్రకారం నాణ్యమైన బియ్యం,నిత్యావసర సరుకులు అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు.మహిళల్లో గర్భిణీలు,బాలింతలు,చిన్న పిల్లల్లో రక్తహీనత, పౌష్టికాహార లోపం అధిగమించవచ్చన్నారు. ప్రజాపంపిణీ ద్వారా పంపిణీ చేస్తున్న ఫోర్టిఫైడ్ బియ్యం ప్రయోజనాల పై అవగాహన






కల్పించాలన్నారు. ఎం.ఎల్.ఎస్. పాయింట్ల వద్ద ఖచ్చితమైన తూకం ఉండేలా చూడాలన్నారు. థంబ్ వేసిన వెంటనే డీలర్లకు రేషన్ సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.ప్రజలకు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలకు బియ్యం, నిత్యావసర సరుకుల పంపిణీ, వినియోగంపై పటిష్టమైన నిఘాతో తనిఖీలు చేయాలన్నారు. ఇందుకోసం పౌర సరఫరాలు, రెవిన్యూ, ఫుడ్ సేఫ్టీ, తూనికలు కొలతలు అధికారుల ప్రత్యేక టాస్క్ ఫోర్స్ బృందాలు అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ పాఠశాలు, వసతి గృహాలలో ఆహారం నాణ్యతలు తరచూ తనిఖీలు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. అవకతవకలకు పాల్పడిన ఏడుగురు రేషన్ డీలర్లుపై క్రిమినల్ కేసులు నమోదు చేయడంతో పాటు రేషన్ దుకాణాలను సీజ్ చేయడం జరిగిందని అన్నారు. విజిలెన్స్ కమిటి సభ్యులు హాస్టళ్లు తనిఖీ చేసి మెనూ పాటిస్తున్నారా లేదా పరిశీలన చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి ఉమారాణి ,డీఆర్డిఓ కౌసల్యాదేవి, జడ్పీ సిఈఓ రామి రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి రాజమణి, జిల్లా పౌర సరఫరాల శాఖ డియం సంధ్యారాణి, జిల్లా ఎస్సీ అభివృద్ధి అధికారి భాగ్యలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి సౌజన్య,రేషన్ దుకాణ డీలర్ సంఘ కార్యదర్శి దామోదర్, ఉపాధ్యక్షులు రాంచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యా, వైద్యం,సానిటేషన్ , ఆరోగ్య సౌకర్యాలపై ప్రతిరోజు నివేదికలు అందించాలి






## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా చూడాలి

## ఆరోగ్య కేంద్రాల్లో రోగుల వివరాలను నమోదు చేయాలి

## ఏఎన్ఎంలు గ్రామాల్లో ఇంటింటి సర్వే నిర్వహించాలి

## అంగన్వాడీల ద్వారా గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం అందించాలి

## జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

కురవి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ): అధికారులు విద్యా,వైద్యం సానిటేషన్ ఆరోగ్య సౌకర్యాలపై ప్రతిరోజు నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు.మంగళవారం కురవి మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్ , ఆశ్రమ హై స్కూల్ , ప్రాథమిక ఆరోగ్య కేంద్ర, బలపాల గ్రామంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్ వాడి కేంద్రం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, లను ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ దసరా సెలవులు ముగిసినందున విద్యార్థిని, విద్యార్థులు పాఠశాలలకు, హాస్టళ్లకు వస్తున్న క్రమంలో తరగతి గదులు, హాస్టల్ రూమ్స్, డైనింగ్ హాల్స్, స్టడీ రూమ్స్, మరుగు దొడ్లు, త్రాగు నీరు, విద్యుత్, తదితర అన్ని సౌకర్యాలు సిద్ధంగా ఉంచాలనీ వార్డెన్లు, ప్రిన్సిపల్ లను ఆదేశించారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో సీజనల్ వ్యాధులకు సంబంధించిన మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, ఇన్ పేషంట్స్, ఔట్ పేషెంట్స్, వివరాలు సేకరించి జ్వరం సర్వే నిర్వహించాలని, గ్రామ స్థాయిలో ఆశ కార్యకర్తలు, ఏఎన్ఎం లు ఇంటింటి సర్వే నిర్వహించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు, చిన్న పిల్లలకు,శ్యామ్, మ్యామ్,వారికి పౌష్టిక ఆహారం అందించాలని, విలేజ్ హెల్త్ ప్రోగ్రాం నిర్వహించి, గ్రామాల్లో ఆరోగ్యం, పరిశుభ్రత, పరిరక్షణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు, గ్రామాల ప్రత్యేక అధికారులు ప్రతీ రోజు పాఠశాలలు, వసతి గృహాలు తనిఖీలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు.



# పదవులే లేని మనిషిగా ఎదిగిన నాయకుడు

## నూకల దశదిన కర్మకు హాజరైన మంత్రులు

## పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల నాగేశ్వరరావు

మరిపెడ,అక్టోబర్ 15,మేజర్ న్యూస్(సూర్య):డోర్నకల్ నియోజకవర్గం మంచి నాయకుడిని కొల్పోయిందని, పదవులే లేని మనిషిగా ఎదిగిన నూకల నరేష్ రెడ్డి వేల మంది గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా సేవ చేశారని మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వర్వర్ రావు అన్నారు.మంగళవారం మరిపెడ మండమలంలోని పురు షోత్తమ యా గూడెం ఏరువాకలో నిర్వ హించిన నూకల సంస్మరణ సభ, దశదిశ కర్మకు వారు హాజరై నూకలతో అనుబంధాన్ని గుర్తుచే శారు. తొలుత ఆయన చిత్ర పటా నికి పూలతో నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఏరువాకల నరేష్ రెడ్డి ఆతిథ్యం అంటే అందరికి ఎంతో ఇష్టమని, ఆయనే స్వయంగా వడ్డిం చేవా రన్నారు.పార్టీలకు అతీతంగా ఆయనకు మిత్రులు ఉన్నారని ,నూ కల అకాల మరణం ఈ ప్రాంత ప్రజలకు తీరని లోటన్నారు. పదవులే లేకుండా 45ఏళ్లు క్రీయశీల రాజకీయాల్లో నూకల కీలకంగా ఉన్నారని, ఇక్కడి ప్రజానీకానికి కష్టంలో అండగా నిలిచి వారి గుండెల్లో లీడర్ గా మిగిలిపోయారన్నారు.వారి వెంట ప్రభుత్వ విప్ డోర్నకల్ శాసనసభ్యులు డాక్టర్ రామచంద్రనాయక్, ఖమ్మం పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి,శాసన సభ్యులు కోరం కనకయ్య,తెల్లం వెంక ట్రావు, జారే ఆదినారాయణ, రాయల నాగేశ్వ రావు, పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, సాధు రమేష్ రెడ్డి,నల్లమల్ల వెంకటేశ్వరావు, మిక్కిలినేని నరేందర్,తుపాకుల ఎలగొండ స్వామి,తదితరులు పాల్గొన్నారు.







# ఎస్సారెస్పీ కెనాల్ లో పడి వ్యక్తి మృతి



రాయపర్తి అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ సూర్య): ఎస్సారెస్పీ కెనాల్ లో పడి ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని మహబూబ్ నగర్ గ్రామంలో మంగళవా రం చోటుచేసుకుంది మృతుని బంధువుల వివరాల ప్రకారం మండలంలోని మహబూబ్ నగర్ గ్రామానికి చెందిన గూడ చిరంజీవి (39) అనే వ్యక్తి గత కొంతకాలంగా వ రంగల్ లోని ట్యాక్సీ నడుతూ జీవం కొనసాగిస్తున్నాడు ఈ క్రమంలో సోమవారం సా యంత్రం పోచం మైదాన్ సమీపంలో ఉన్న ఎస్ ఆర్ ఎస్ సి కెనాల్ ప్రక్కనే తన బైక్ పార్కు చేసి తన సెల్ ఫోన్ ను బైక్ మీద ఉంచి కాళ్లు చేతులు కడుక్కోవడానికి కెనాల్ లోకి దిగాడు ఈ క్రమంలో కాలుజారి ప్రమాదవశాత్తు అందులో పడి నీటి ప్రవాహానికి కొట్టుకుపోయాడు అయితే తన భార్య వనిత తరచూ అతనికి ఫోన్ చేస్తుండడంతో ఫోన్ రింగ్ అవుతు ఉండగా అటుగా వెళుతున్న వ్యక్తులు గమనించి సెల్ఫోన్ బైక్ ఇక్కడ ఉందని ఇక్కడ ఎవరూ లేరు అని వారు ఆమెకు సమాచారం అందించారు దీనితో భయపడిన వనిత తన బంధువులకు సమాచారం అందించి చిరంజీవి కోసం గాలించగా మంగళవారం ఉదయం ఎస్ ఆర్ ఎస్ సి కెనాల్ లో కొద్ది దూరం కొట్టుకుపోయి చిరంజీవి మృతి చెంది ఉన్నట్లు వారు తెలిపారు మృతుని భార్య వనిత మట్టేవాడ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం కు తరలించినట్లు వారు తెలిపారు మృతునికి భార్య వనిత కుమారుడు కుమార్తె కలరుగ్రామంలో విషాదఛాయలు ప్రమాదవశాత్తు ఎస్సారెస్పీ కెనాల్ లో పడి మృతి చెందిన చిరంజీవి మృతదేహాన్ని తన స్వగ్రామమైన మహబూబ్ నగర్ గ్రామానికి తీసుకురాగా గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి చిరంజీవి అందరితో కలిసి మెలిసి ఉండేవారని ఎవరితోని ఎలాంటి వైరము లేకుండా ఉండేవాడని గ్రామస్తులు కంటతడి పెట్టుకున్నారు చిరంజీవి తన ఇద్దరు చిన్న పిల్లలను చూసి వారి కుటుంబ సభ్యులు వినిపిస్తున్న తీరు పలువురిని కంటతడి పెట్టించింది.



# పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: పత్తి కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. మంగళవారం ఐ డి ఓ సి కార్యాలయపు కాన్ఫరెన్స్ హాల్లో పత్తి కొనుగోలు ప్రక్రియపై మార్కెటింగ్, సహకార, సిసిఐ, పోలీస్,అగ్నిమాపక, వ్యవసాయ కాటన్ మిల్లుల యజమానులతో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పత్తి కొనుగోలు ఏర్పాట్లకు సంబంధించి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పత్తి కొనుగోలు సీజన్ ప్రారంభం అవుతున్నదని సిసిఐ ద్వారా కొనుగోలు చేయుటకు అన్ని ఏర్పాట్లు చేయాలని తెలిపారు. నవంబర్ మొదటి వారం నుండి పత్తి కొనుగోలు కేంద్రాలకు వస్తుందని తెలిపారు. జిల్లాలో 93 వేల ఎకరాలలో పత్తి సాగు జరిగిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పత్తి కొనుగోలు సజావుగా, సక్రమంగా సాగేందుకు ఏర్పాట్లు చేయాలని అన్నారు. జిల్లాలో ఐదు పత్తి





మిల్లులు ఉన్నాయని రైతులు విక్రయాలు చేసేందుకు దగ్గరలో ఉన్న మిల్లులకు ట్యాగింగ్ చేయాలని తెలిపారు. కొనుగోలు చేసిన పత్తి నిల్వ ఉంచేందుకు గోదాములను సిద్ధం చేయాలని ఆదేశించారు. ఈ నెల 25 వ తేదీ వరకు పత్తి కొనుగోళ్ళు ప్రారంభించాలన్నారు. సీసీఐ ద్వారా మాయిచ్చర్ మిషన్, సీసీ కెమెరాలు, బయోమెట్రిక్ ఏర్పాటు చేయాలన్నారు. ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పోలీస్ శాఖకు సూచించారు. తూనికలు కొలతలు శాఖ ద్వారా ప్రతి కొనుగోలు కేంద్రాలలో కాంటాలకు స్టాంపింగ్ చేయాలని ఆదేశించారు. గోదాములు, మిల్లుల వద్ద అగ్నిపాక శాక ద్వారా అగ్నిప్రమాదాలు జరగకుండా పటిష్ఠ చర్యలు చేపట్టాలని అన్నారు.భ్టొుజూజూడ యాప్ ను రైతులు డౌన్లోడ్ చేసుకోవాలని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ ఈ యాప్ ద్వారా తెలుసుకోవచ్చని పేర్కొన్నారు. మద్దతు ధర 7521 రూపాయలుగా ప్రకటించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి కనక శేఖర్, సహకార అధికారి వాల్యానాయక్, తూనికలు కొలతలు శాఖ అధికారి శ్రీలత తదితరులు పాల్గొన్నారు

# పరకాలలో ఏబిసి సెంటర్ ఏర్పాటు

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య

పరకాల, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: పరకాల లో యానిమల్ బర్త్ కంట్రోల్(ఏబీసీ) సెంటర్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య తెలిపారు. మంగళవారం హనుమకొండ జిల్లా పరకాల లోని ప్రభుత్వ పశు వైద్యశాలను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పశు వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యులు, సిబ్బంది గురించి వివరాల తో పాటు పశువులకు అందిస్తున్న వైద్య సేవలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పశువులకు అవసరమయ్యే శస్త్ర చికిత్సలు ఎక్కడ నిర్వహిస్తున్నారనే వివరాలను స్థానిక పశు వైద్యాధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పశు సంవర్ధక, మున్సిపల్ శాఖల ఆధ్వర్యంలో యానిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఏబీసీ సెంటర్ ఏర్పాటుకు తగిన స్థల సేకరణ, సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోనున్నట్లు పేర్కొన్నారు. పశు వైద్యశాల భవన మరమ్మతుల కోసం ప్రతిపాదనలు అందచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో పరకాల ఆర్డీవో డాక్టర్ కె.నారాయణ, తహసిల్దార్ భాస్కర్, జిల్లా పశుసంవర్ధక శాఖ ఏడి



డాక్టర్ శ్రీనివాస్, పరకాల పశుసంవర్ధక శాఖ ఏడి డాక్టర్ విజయ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.







# సఖి కేంద్రం సేవలను సద్వినియోగం చేసుకోవాలి

## హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య



హనుమకొండ సూర్య ప్రతినిధి, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: సఖి కేంద్రంలో అందిస్తున్న సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్య అన్నారు. మంగళవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లో సఖి కేంద్రం ద్వారా మహిళలకు అందిస్తున్న వివిధ సేవలకు సంబంధించిన పోస్టర్ తో పాటు వీడియోను కలెక్టర్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ వివిధ సమస్యలను ఎదుర్కొంటున్న మహిళలు సఖి కేంద్రాన్ని సంప్రదించి నట్లయితే బాధిత మహిళలకు బాసటగా నిలుస్తుందన్నారు. సమస్యల్లో ఉన్న మహిళలు సఖి కేంద్రం వాట్సప్ నెంబర్ 7382983088, ఉమెన్ హెల్ప్ లైన్ 181 ద్వారా సంప్రదించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా సంక్షేమ అధికారి జయంతి, ఇతర అధికారులతో పాటు సఖి కేంద్రం ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఈనెల 17వ తేదీన కలెక్టర్ కార్యాలయంలో

# మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు



జనగామ అర్బన్, అక్టోబర్ 15 ,మేజర్ న్యూస్: ఈనెల 17వ తేదీన మహర్షి వాల్మీకి జయంతి ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జయంతి వేడుకలను కలెక్టరేట్ లో ఘనంగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ఒక ప్రకటన లో తెలిపారు . ఈనెల 17వ తేదీ ఉదయం 11 గంటలకు కలెక్టర్ కార్యాలయం (ఐ.డి.ఓ.సి.)లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే జయంతి కార్యక్రమం లో అధికారులు అందరూ తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు.

# పిఆర్‌టియుతోనే ఉపాధ్యాయుల సమస్యలకు పరిష్కారం



### ఉపాధ్యాయులకు మెరుగైన పిఆర్సి ఇప్పిస్తాం

### ఎమ్మెల్సీగా మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

### రాష్ట్ర అధ్యక్షులు,ఎమ్మెల్సీ అభ్యర్థి శ్రీపాల్ రెడ్డి

గీసుగొండ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే సంఘం పి.ఆర్.టి.యుదే నని ఆసంఘం రాష్ట్ర అధ్యక్షులు శ్రీపాల్ రెడ్డి అన్నారు.ఖమ్మం,నల్గొండ, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పి.ఆర్.టి.యు రాష్ట్ర అధ్యక్షులు పింగిలి శ్రీపాల్ రెడ్డి తాను పని చేస్తున్న గీసుగొండ మండలంలోని శాయంపేట జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో ఓటర్ నమోదు కార్యక్రమాన్ని ప్రధానోపాధ్యాయులు సంపత్ రావు ఆధ్వర్యంలో ప్రారంభించారు.అనంతరం టీ.ఎస్ మోడల్ స్కూల్ లో నమోదు కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా శ్రీపాల్ రెడ్డి మాట్లాడుతూ పి.ఆర్.టి.యు సంఘం ఉపాధ్యాయుల అన్ని సమస్యలను పరిష్కరిస్తుందని అన్నారు,త్వరలోనే ఏకీకృత సర్వీస్ రూల్స్ సాధిస్తామని,మంచి పి.ఆర్.సి ఇప్పిస్తామని అన్నారు.కేజీవీబీ ఉద్యోగులకు మినిమం టైం స్కేల్ ఇప్పిస్తామని,మోడల్ స్కూల్ టీచర్స్ కి 010 పద్దు ద్వారా జీతాలు,అన్ని యాజమాన్య పాఠశాలల టీచర్స్ కు హెల్త్ కార్డ్ ఇప్పించే భాధ్యత పి.ఆర్ టి.యు దేనని అన్నారు. ఉపాద్యాయులు ఏం.ఎల్.సి



ఎన్నికలలో తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఈదునూరి రవీందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి అబ్దుల్ గఫార్,మండల అధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి మార్థ శ్రీనివాస మరియు రాష్ట్ర అసోసియేట్ అద్యక్షులు వెంకట్ రావు,సుధాకర్ రెడ్డి,ఉషా పద్మినీ, మండల కార్యదర్శి మాధవి,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సునీత, ఉపాధ్యాయిని ఉపాద్యాయులు పాల్గొన్నారు.



## అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శం

### పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్

పరకాల, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: అబ్దుల్ కలాం జీవితం యువతకు ఆదర్శమని పరకాల ప్రభుత్వ డిగ్రి కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి. సంతోష్ కుమార్ అన్నారు. మంగళవారం పరకాల డిగ్రి కళా శాలలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ప్రొగ్రాం అధికారి అశోక్ మోరె ఏర్పాటు చేసిన అబ్దుల్ కలాం జయం తి వేడుకలకు ముఖ్య అతిథిగా డాక్టర్ బి. సంతోష్ కుమార్ హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యూస్ పేపర్ బాయ్ పేపర్లో న్యూస్ అయ్యాడు. తన సంతకాన్ని ఆటోగ్రాఫ్గా మలుచుకు న్నారని చెప్పారు. ఆయనే ఏపీజే అబ్దుల్ కలామన్నారు. ఆయన జీవితాన్ని యువత తీక్షణంగా అధ్యాయ నం చేసి అనుసరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో డాక్టర్ మల్లయ్య, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ విజయపాల్ రెడ్డి, డాక్టర్ భీమ్ రావు, డాక్టర్ పావని, మహేందర్ రావు, డాక్టర్ కల్పన, సమ్మయ్య, డాక్టర్ అశోక్, జగదీష్ బాబు, ఈశ్వరయ్య , డాక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, డాక్టర్ సంజయ్, డాక్టర్ స్వప్న, అధ్యాపకులు కృష్ణ, వంశీ, నవీన్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## దసరాకు ఫుల్లు గా తాగేశారు

### పరకాల ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో

### 7 కోట్ల 41 లక్షల మద్యం అమ్మకాలు

### పరకాల ఎక్సైజ్ ఎస్ఐ జ్యోతి

పరకాల, అక్టోబర్ 15, మేజర్ న్యూస్: దసరాకు పరకాల ఎక్సైజ్ పరిధిలో మద్యం అమ్మకాలు జోరుగా సాగాయి. ప్రజలు పండుగకు రెండు, మూడు రోజుల ముందుగానే గ్రామాలకు చేరుకోవడంతో స్నేహితులు, బంధువులతో కలిసి మద్యం తాగారు. మద్యం ప్రియులు మద్యాన్ని ఎక్కువ మొత్తంలో కొనుగోలు చేశారు. గతేడాది కంటే ఈసారి మద్యం అమ్మకాలు ఎక్కువగా జరిగినట్లు పరకాల ఎక్సైజ్ ఎస్సై జ్యోతి తెలిపారు. శనివారం దసరా రావడంతో ఉపవాసాలు ఉన్న వారు పండుగను కొందరు శుక్రవారం, మరికొంత మంది ఆదివారం చేసుకున్నారు. ఈ మూడు రోజుల్లో ఐఎంఎల్ డిపో నుండి మద్యం విక్రయాలు జోరుగా సాగాయి. గత సంవత్సరం 5 కోట్ల 60 లక్షల మద్యం అమ్మకాలు జరగగా ఈ సంవత్సరం 7 కోట్ల 41లక్షల మద్యం అమ్మకాలు జరిగాయి. గత సంవత్సరం కంటే1.81 శాతం ఎక్కువగా మద్యం అమ్మకాలు జరిగినట్లు తెలిపారు. శనివారం పండుగ సందర్భంగా డిపో బంద్ ఉంది . కాగా అంతకు ముందు దసరా పండుగ ను పురస్కరించుకొని డిపో నుంచి 6805 ఐఎంఎల్ కేసులు, బీర్లు 13808 కేసులు అనగా సుమారు 7 కోట్ల 41లక్షల విలువైన మద్యం వైన్షాపులు, బార్లకు తీసుకెళ్లారు.

## గాలికుంటు టీకాలు, నట్టల నివారణ మాత్రలను వేయించాలి

### చెన్నారావుపేట మండల పశువైద్యాధికారి జాటోతు మంజీలాల్

చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): పశువులకు గాలికుంటు టీకాలు, నట్టల నివారణ మాత్రలను వేయించాలని చెన్నారావుపేట మండల పశువైద్యాధికారి జాటోతు మంజీలాల్ అన్నారు. మంగళవారం ఉప్పరపల్లి, జల్లి, ఖాదర్ పేట గ్రామాలలో పశువులకు గాలికుంటు టీకాలు, మట్టల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. గ్రామాలలోని రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి పశువైద్యాధికారిని రాధిక, పశువైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# రానున్న పంచాయితీ ఎన్నికల్లో కని విని ఎరగని రీతిలో బిజెపి ఫలితాలు

### సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న గంట, ముత్తిరెడ్డి

అయినవోలు మేజర్ న్యూస్ సూర్య అక్టోబర్ (15) వరంగల్ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గంటా రవికుమార్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ ఘన విజయం సాదిస్తుంది. చరిత్ర సృష్టించిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమం. కేవలం కొన్ని రోజుల్లో కోట్లకి పైగా ప్రజలు పార్టీ సభ్యత్వం పొందారు.వరంగల్ జిల్లా ఐనవోలు మండలం, పంథిని గ్రామం పర్వతగిరి మండల కేంద్రంలో 262వ బూత్ లో, చింతానెక్కొండ 246వ బూత్ పరిధిలో తెలంగాణలో బీజేపీని బలోపేతం చేసే లక్ష్యంతో సాగుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గంట రవికుమార్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశానికి ప్రధాన సేవకుడు. దేశంలోని నూట నలభై కోట్ల ప్రజలకు నేతృత్వం వహిస్తున్నారని, విధి నిర్వహణ కోసం పగలనక రాత్రనక ప్రధాని పని చేస్తున్నారు. ప్రధాని నరేంద్ర మోడీ మనందరికీ ఆదర్శం. పార్టీ బలోపేతం కోసం కృషి చేస్తున్నారు. దేశ హితం కోసం పనిచేసే పార్టీ బీజేపీ అని కొనియాడారు. గతంలో అధికారంలో ఉన్న పార్టీనీ ఇప్పుడు అధికారం లో ఉన్న పార్టీనీ చూస్తున్నామని, రాష్ట్ర అభివృద్దినీ కుంటుపడేలా చేస్తున్నారని, 2047 వరకు



భారత్ అభివృద్ధి చెందిన దేశంగా చేయాలని లక్ష్యంతో ప్రధాని మోడీ పని చేస్తున్నారన్నారని జిల్లా బిజెపి అధ్యక్షులు గంట రవికుమార్ అన్నారు. ఎందుకోసం తెలంగాణ కావాలని కోరుకున్నమో అది నెరవేరాలి అంటే బీజేపీ స్థానిక ఎన్నికలల్లో విజయం సాధించడం అవసరమనన్నారు. ప్రధాన మంత్రి నిర్దేశించిన ప్రణాళికకు అనుగుణంగా దేశాన్ని అభివృద్ధి చెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. స్కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల నిరాశతో ఉన్నందున ఉత్సాహంగా బిజెపి పార్టీ సభ్యులు అవుతున్నారని పేర్కొన్నారు. ప్రతి పోలింగ్ బూత్లో సభ్యత్వ నమోదు లక్ష్యాలు వివరించి, పార్టీ శ్రేణులు ఆ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మార్గనిర్దేశం చేశారు. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు సభ్యత్వ నమోదు ప్రక్రియ ఎంతో దోహదపడుతోందని అన్నారు. ప్రతి గ్రామానికి, ప్రతి ఇంటికి వెళ్లి అన్ని వర్గాల నుంచి సభ్యత్వాలు స్వీకరించాలని ఆదేశించారు. ప్రతి పోలింగ్ బూత్ లలో సభ్యత్వ నమోదు లక్ష్యాలను వివరించి, పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో సభ్యత్వ నమోదు చేపట్టాలని అధిష్ఠానం నిర్ణయం తీసుకుందని మార్గనిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లాడి తిరుపతిరెడ్డి, రాష్ట్ర నాయకులు ముత్తిరెడ్డి కేశవరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఏకాంతం గౌడ్, బిజెపి నాయకులు కుడికాల శ్రీధర్, కన్నయ్య, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు ఎర్రగోళ్ల భరత్ వీర్, నియోజకవర్గ శక్తికేంద్ర ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, పలు మోర్చా నాయకులు, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేతనాలు లేక వెతలు



## పెండింగ్ బకాయిలను విడుదల చేయాలి

### ఆర్డీవో కు వినతి పత్రం ఇచ్చిన

### ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు

నర్సంపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): బకాయిలుగా ఉన్న బోధనా రుసుములను వెంటనే విడుదల చేయాలని కోరుతూ స్థానిక ఆర్డీవో కృష్ణవేణి కి మంగళవారం ప్రైవేట్ కళశాల యాజమాన్యాల అసోసియేషన్ బాధ్యులు వినతి పాత్రా అందించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలపైననే గ్రామీణ ప్రాంత కళాశాలలు ఆధారపడి నడుస్తున్నవని, ఎంతో మంది నిరుద్యోగులకు ఉపాధిని కల్పిస్తున్నామని,. కానీ గత మూడు సంవత్సరాలుగా ప్రభుత్వం ఇచ్చే ఉపకార వేతనాలు ఇవ్వకపోవడం వలన నిరుద్యోగులకు జీతాలు ఇవ్వలేని పరిస్తితి ఉందని ,అద్దె భవనాలకు కిరాయి ఇవ్వలేని సంక్షోభానికి యాజమాన్యాలు గురి అవుతున్నయని ఆవేదన వ్యక్తం చేశారు. 2023 ఆగస్టు- సెప్టెంబర్ నెలలో గత ప్రభుత్వం విడుదల చేసిన ఉపకార వేతనాల మంజూరు టోకెన్లు వచ్చి ప్రభుత్వం దగ్గర దాదాపు 600 కోట్ల పై చిలుకు పెండింగ్ లో ఉన్నవని,నేటికి వాటికి మోక్షం కలగలేదన్నారు. ఇంకా మంజూరు కాని ఉపకార వేతనాలు మూడు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్నవని, ఇలాంటి క్లిష్ట పరిస్థితులలో కళాశాలలు నిర్వహించలేని స్థితిలో ప్రైవేటు యాజమాన్యాలు ఉన్నయని,కొంతమంది యాజమాన్య మిత్రులు తట్టుకోలేని వారు గుండెపోటుతో మృతి చెందారని, మరికొంత మంది



ఆత్మహత్యలు చేసుకున్నారని అన్నారు . దిక్కులేని పరిస్థితులలో ప్రైవేటు యాజమాన్యాలు నిరవధి కంగా డిగ్రీ, పీజి కళాశాలలను మూసివేయాలని నిర్ణయించామని అన్నారు. తప్పని పరిస్థితిలలో రాబోయే డిగ్రీ సెమిస్టర్ మరియు గ్రూప్ ఐ, గ్రూప్ ఐఐ పరీక్షలను బహిష్కరించడానికి వెనకాడబోమని ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలల అసోసియేషన్ నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో వివిధ కళాశాలల డైరెక్టర్లు గోగుల ప్రభాకర్ రెడ్డి, జీజుల సాగర్, మోర్తాల రామ్ రాజ్ , మాచర్ల రమేష్, డిగ్రీ,పీజీ కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాదిగల పై కుల వివక్షత చూపిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

### ఎంఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ

చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): మాదిగల పై కుల వివక్షత చూపిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఎంఎస్ పి జాతీయ నేత మంద కుమార్ మాదిగ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మండలంలోని ఉప్పరపల్లి గ్రామంలో ఎన్నో ఏళ్లుగా మాదిగల పై కుల వివక్షత కొనసాగుతూ వస్తుందన్నారు. అంతేగాక ఈనెల 11న ఉప్పరపల్లి గ్రామంలోని మాదిగలు, రెడ్డి కులస్తుల మధ్య గొడవ జరగగా చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ లో రెడ్డి కులస్తులైన్ కట్కూరి రాజిరెడ్డి, వట్టే రవి కిరణ్ రెడ్డి, వట్టే శ్రీనివాస్ రెడ్డి, దొనకొండ కర్నాకర్ రెడ్డిల పై ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. వీరిపై వెంటనే పోలీసులు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఉన్న మాదిగల పై మరోసారి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలన్నారు. తక్షణమే ఇరు వర్గాల వారికి కౌన్సిలింగ్ నిర్వహించి గొడవలు కాకుండా చూడాలని అంతేగాక మాదిగల పై జరుగుతున్న దాడులను అరికట్టే విధంగా అవగాహన సదస్సును ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు కట్ల రాజశేఖర్ మాదిగ, ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు కల్లెపెల్లి ప్రణయ్ దీప్ మాదిగ, ఎంఎస్ పి రాష్ట్ర నాయకులు పుట్ట రవి



మాదిగ, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు చిన్నపెల్లి రవి మాదిగ, మండల అధ్యక్షులు ఆకులపల్లి ఉప్పల్లయ్య, చిలపాక యాకన్న, కాంపెల్లి రాజు, బరుపట్ల వీరేశం,బొమ్మెర నరేందర్, చిలపాక బాబు, నవిండ్ల కొమ్మాలు, నవిండ్ల అనిల్, గూడేల్లి రాజు, నవిండ్ల ప్రవీణ్, నవిండ్ల నవీన్, బొమ్మెర సాంబయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అబ్దుల్ కలాం జయంతి



జఫర్ గడ్, అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని కూనూర్ ఉన్నత పాఠశాలలో స్వర్గీయ భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాం జయంతి వేడుకను కూనూరు ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. జఫర్గడ్ మండల విద్యాధికారి కూనూరు పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎండి పర్వేజ్ పాఠశాల ప్రాంగణంలోని అబ్దుల్ కలాం విగ్రహానికి పూలమాల వేశారు. అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ద ఇండియా గా పేరుపొందిన అబ్దుల్ కలాం గారి జీవితం అందరికీ ఆదర్శప్రాయమైనదని చెప్పారు కలలు కనండి వాటిని సాకారం చేసుకోండి అని చెప్పిన గొప్ప మహనీయుడు అని వారిని కొనియాడారు పేపర్ బాయ్ గా మొదలుపెట్టిన తన జీవితం రాష్ట్రపతిగా ముగించారని ఎన్నో ఆటుపోటులు కలిమి లేమిడులు అనుభవించారని విద్యార్థులకు దిక్సూచిగా ఎప్పటికీ నిలిచిపోతారని అబ్దుల్ కలాం గొప్పతనాన్ని వారి ఈ సందర్భంగా విద్యార్థులకు వివరించారు: ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బాధితులకు మొబైల్ ఫోన్ ల ను అప్పగించిన పోలీసులు



చిట్యాల, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: మండలం లోని పలు గ్రామాలకు చెందిన బాధితులకు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను ఎస్ఐ శ్రావణ్ కుమార్ అందజేశారు. మండల కేంద్రానికి చెందిన టేకు లక్ష్మయ్య, మూడు నెలల క్రితం చిట్యాల నుంచి భూపాలపల్లి బస్సులో వెళుతున్న క్రమంలో తన మొబైల్ ఫోన్ పోయిందని ఫిర్యాదు చేశారు. ముచినిపర్తి గ్రామానికి చెందిన గుండెపురెడ్డి రాజిరెడ్డికి చెందిన మొబైల్ ఫోను ఆరు నెలల క్రితం తన ఇంటి ముందు తన మొబైల్ ఫోన్ పెట్టి ఇంట్లోకి వెళ్లి వచ్చే క్రమంలో కనబడట్లేదని పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు సిఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించి మంగళవారం బాధితులకు ఎస్ఐ శ్రావణ్ కుమార్ ఫోన్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోమల, మమత, లాల్ సింగ్ పాల్గొన్నారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల హాస్టల్ కు తాళం

### అద్దె చెల్లించకపోవడంతో తాళం వేసిన భవన యజమాని



చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): చెన్నారావుపేట మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్ భవనానికి భవన యజమాని కంది గోపాల్ రెడ్డి మంగళవారం తాళం వేశారు. దుగ్గొండి సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల హాస్టల్ చెన్నారావుపేట మండల కేంద్రంలోని సిద్ధార్థ గురుకుల హై స్కూల్ భవనంలో గత కొద్ది సంవత్సరాలుగా నడుస్తుంది. అంతేకాక హాస్టల్ కూడా ఇందులోనే కొనసాగుతుంది. గత కొన్ని నెలలుగా భవనానికి సంబంధించిన అద్దె డబ్బులను చెల్లించకపోవడంతో భవనానికి తాళం వేసినట్లు తెలిపారు. వెంటనే భవనంకు సంబంధించిన అద్దె డబ్బులను ప్రభుత్వం వెంటనే చెల్లించాలని ఆయన కోరారు.

# కాటారంలో ఎల్ ఆర్ ఎస్ సర్వే



కాటారం ,అక్టోబర్ 15, మేజర్ సూర్య న్యూస్: కాటారం మండలంలో ల్యాండ్ రెగ్యులేషన్ స్కీమ్ (ఎల్ ఆర్ ఎస్ ) భూముల సర్వే శరవేగంగా కొనసాగుతోంది. గత మూడు రోజుల నుండి జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలో మూడు సర్వే బృందాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ఎల్ఆర్ఎస్ స్కీమ్ లో అప్లై చేసుకున్న ప్లాట్ల వద్ద సర్వేలు నిర్వహిస్తున్నాయి. కాటారం పోతులవాయి, గారేపల్లి గ్రామ శివారులో ఉన్న ప్లాట్లను క్షుణంగా పరిశీలిస్తున్నాయి. మంగళవారం కాటారం మండలంలో మండల పంచాయతీ అధికారి పీ .వీరస్వామి ఆధ్వర్యంలో ఎల్ ఆర్ ఎస్ సర్వే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఎఈ రాజేష్, పంచాయతీ కార్యదర్శులు షఫీర్ ఖాన్, నవ్యశ్రీ, పి శ్రీనివాస్, నాగరాజు, రాజశేఖర్, వంశీకృష్ణ, గంగాధరన్, ప్రవీణ్, కుమార స్వామి, రెవెన్యూ శాఖ, పంచాయతీ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చిట్యాల, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: అనారోగ్యంతో మృతి చెందిన మృతుని కుటుంబానికి శ్రీ మిత్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఆర్థిక సాయాన్ని అందజేశారు. మండలంలోని జూకల్ గ్రామానికి చెందిన డబ్బాల దేవేందర్ అనారోగ్యంతో మృతి చెందగా శ్రీ మిత్ర ఫౌండేషన్ చైర్మన్ అట్టెం రమేష్ ముదిరాజ్ ఆధ్వర్యం లో రూ. పది వేల నగదు తో పాటు బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ మత్స్య పారిశ్రామిక అధ్యక్షులు బుస్సా రామన్న, నర్సయ్య, మొగిలి, సమ్మయ్య, శంకర్, యూత్ అధ్య క్షులు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం తాగి వాహనాలు నడుపవద్దు

### డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన నలుగురికి జైల్ శిక్ష,జరిమాన



నర్సంపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): నర్సంపేట పోలీస్ స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహిస్తున్న క్రమంలో మద్యం తాగి వాహనాలునడుపుతున్న నలుగురిని పట్టుకుని స్థానిక కోర్టులో హాజరుపరచినట్లు పట్టణ ఎస్ ఐ రవికుమార్ తెలిపారు .పట్టణంలోని వల్లభ్ నగర్ కు చెందిన చింత కింది సురేందర్ , సర్వపురానికి చెందిన దారా అరుణ్ , ఇందిరానగర్ కు చెందిన మహమ్మద్ అహ్మద్,కొత్తగూడ మండలం ఓటాయి కు చెందిన మాలోత్ సంతోష్ లకు ఒక్కొక్కరికి ఐదు రోజుల జైలు శిక్ష , వెయ్యి రూపాయలు జరిమానను జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ కొత్త లక్ష్మీ నారాయణ విధించారు. ఈ సందర్భంగా పోలీసు లు మాట్లాడుతూ మద్యంసేవించి వాహనాలు నడపరాదని, ఒకవేళ వాహనాలు నడిపితే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడునని,వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు కొరకు ఆర్టీవో కి సిఫారస్సు చేస్తామని హెచ్చరించారు.

## జవహర్ నగర్ మోడల్ స్కూల్లో ఖాళీ పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

### ప్రిన్సిపాల్ కృష్ణ



వెంకటాపూర్(రామప్ప) అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని జవహర్ నగర్ గ్రామంలో ఉన్న మోడల్ స్కూల్లో ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపాల్ కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగ వారు మాట్లాడుతూ మోడల్ స్కూల్లో పిజిటి ఎకనామిక్స్ , టిజిటి హింది సబ్జెక్టులలో అర్హత కలిగిన అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ఈనెల 17న పాఠశాలలో నిర్వహించే డెమో ఇంటర్వ్యూలకు హాజరు కావాలని ప్రిన్సిపాల్ కృష్ణ ఈ సందర్భంగా తెలిపారు.

## నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఉపయోగం

### డి.ఎస్.పి సంపత్ రావు



చిట్యాల, అక్టోబర్ 15 మేజర్ న్యూస్: నేరాల నియంత్రణకు అసాంఘిక చర్యలకు పాల్పడుతున్న వారిని అరికట్టేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని భూపాలపల్లి డిఎస్పీ సంపత్ రావు అన్నారు. మంగళవారం మండలంలోని చల్లగరిగ గ్రామ పంచాయతీలో ఏర్పాటు చేసిన 20 సీసీ కెమెరాలను డిఎస్పి సంపత్ రావు ప్రారంభించారు. అనంతరం డిఎస్పి సంపత్ రావు మాట్లాడుతూ గ్రామాలలో అసాంఘిక కార్యకాలపాలకు, నేరాలకు పాల్పడుతూ తప్పించుకుంటున్న వారిని గుర్తించేందుకు సీసీ కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. సీసీ కెమెరాలు ఉంటే ప్రజల్లో భయం పోయి ధైర్యంగా ఉంటారని చెప్పారు. గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు వచ్చిన గ్రామస్తులను డిఎస్పి అభినందించారు. ఈ కార్యక్రమంలో సీఐ దగ్గు మల్లేష్ యాదవ్, ఎస్సై శ్రావణ్ కుమార్, శిక్షణ ఎస్సైలు మహేష్, రాజశేఖర్, పోలీసు సిబ్బంది నవీన్, సందీప్, నాగరాజు, నాయకులు కర్రె అశోక్ రెడ్డి, నోముల నాగరాజు, ఆకుల సుధాకర్, బండి రాజు, పర్వతాలు, తడక కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బాలికలు చదువులో రాణించాలి

### జిల్లా సంక్షేమ శాఖ అధికారి చిన్నయ్య

భూపాలపల్లి రూరల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ సూర్య:బాలికలు చదువులో రాణించాలని జిల్లా సంక్షేమ అధికారి చిన్నయ్య అన్నారు. అంతర్జాతీయ బాలికల దినోత్సవం సందర్భంగా బేటి బచావో -భేటీ పడావో కార్యక్రమంలో భాగంగా సుభాష్ కాలనీ అంగన్వాడి సెంటర్లో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు .అనంతరం ఆయన మాట్లాడుతూ ఆడపిల్లలపై ఉండే వివక్షత హింస బాల్యవివాహాల వల్ల జరిగే నష్టాలు గురించి వివరించారు .సమాజ నిర్మాణంలో మహిళల పాత్ర గొప్పదని, మహిళలు నేడు పురుషులకు సమానంగా రాణిస్తున్నారని, ఆడపిల్లలకు చిన్న వయసులోనే వివాహాలు చేసి ఇబ్బందులకు గురి చేయొద్దని ,ఇద్దరు ఆడపిల్లలు ఉన్న తల్లిదండ్రులు సుకన్య సమృద్ధి యోజన పథకమును ఉపయోగించుకోవాలని సూచించారు. 18 సంవత్సరాలలోపు పిల్లలకు ఏమైనా సమస్యలు వస్తే 1098 నెంబర్ ని ఉపయోగించుకోవాలని తెలిపారు .ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ అనూష, అకౌంటెంట్ సురేష్ ,సూపర్వైజర్స్ అరుణ, రజిత చైల్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్, తిరుపతి కేస్ వర్కర్స్ ,కళావతి సాయిరాం ,అంగన్వాడి టీచర్ వసంత ,మహిళలు తదితరులు పాల్గొన్నారు



# రాజ్యాంగ విరుద్ధంగా ఇందిరమ్మ కమిటీల ఎంపిక

## ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు



మంగపేట, అక్టోబర్ 15, సూర్య(మేజర్ న్యూస్):రాజ్యాంగంలోని ఆర్టికల్ 342 ప్రకారంగా ఫిఫ్త్ షెడ్యూల్ భూభాగంలో 1/70,1/59 మరియు పీసా చట్టాలు అమలులో ఉన్నందున ఇటీవల ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కొరకు పంచాయితీ స్థాయిలో కమిటీల ఎంపిక కొరకు ఇచ్చినటువంటి జీవో 33 ఏజెన్సీ ప్రాంతంలో చల్లదని తక్షణమే ఆ జీవోను ఏజెన్సీ ప్రాంతానికి వర్తించకుండా రద్దు పరచాలని ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల అధ్యక్షులు డబ్బుల ముత్యాలరావు అన్నారు. మంగళవారం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ మండల నాయకుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో డబ్బుల ముత్యాల రావు హాజరై మాట్లాడుతూ లబ్ధిదారులను పెసా కమిటీల ద్వారా గ్రామసభలు నిర్వహించి ఎన్నుకునే అవకాశం ఉన్నప్పటికీ ప్రభుత్వం ఆదివాసీ చట్టాలను హక్కుల కాలరాస్తూ ఏజెన్సీ ప్రాంతానికి కూడా కమిటీ ల నియామకం పేరుతో చేస్తున్నటువంటి చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. గత ప్రభుత్వ విధానాలను పున రావృతం చేస్తూ ఏజెన్సీ చట్టాల ను అమలుపరచకుంటే న్యాయపరమైన పోరాటంతో ప్రభుత్వానికి తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ పోర్టల్ విధానంతో ఫిఫ్త్ షెడ్యూల్ ప్రాంతంలో గిరిజనేతరులకు కూడా ఇంటి స్థలం మరియు ఇంటికి హక్కు కల్పించే విషయంలో ఆదివాసిలు గౌరవ హైకోర్టును ఆశ్రయించి ప్రభుత్వ విధానాలను వ్యతిరేకంగా స్టే ఆర్డర్ ఉన్నదని తెలిపారు. కోర్టు ఉత్తర్వులను పరిగణలోకి తీసుకోకుండా జీవోల పేరుతో ఏజెన్సీ చట్టాలను గౌరవించకుండా ప్రభుత్వాలు ఇష్టారీతిన వ్యవహరిస్తే ఊరుకునేది లేదని అన్నారు.

# ఫిర్యాదులతో పోలీస్ స్టేషన్‌కు వచ్చే వారికి న్యాయం చేయాలి

## నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్



చెన్నారావుపేట అక్టోబర్ 15 (సూర్య మేజర్ న్యూస్): పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారికి పోలీసులు తగిన న్యాయం చేయాలని నర్సంపేట ఏసిపి కిరణ్ కుమార్ అన్నారు. మంగళవారం చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, పెట్టెలు, పోలీసుల పనితీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్ కు ఫిర్యాదు చేయడానికి వచ్చిన వారిపట్ల గౌరవంగా ఉంటూ ఫిర్యాదులను స్వీకరించి ఎప్పటికప్పుడు కేసులను పరిష్కరించాలని సూచించారు. అలాగే కేసులు పెండింగ్ లో లేకుండా చూసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ సిఐ చంద్రమోహన్, చెన్నారావుపేట ఎస్ఐ రాజేష్ రెడ్డి, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఐ ఐఎల్ వారి నూతన ఉత్పాదనపై అవగాహన సదస్సు



నల్లబెల్లి అక్టోబర్ 15మేజర్ న్యూస్ సూర్య: నల్లబెల్లి మండలం గోవిందపురం గ్రామంలో ఐ ఐ ఎల్ కంపెనీ నూతనగా ఉత్పాదన అయినా టొరి సూపర్ ను నర్సంపేట సేల్స్ ఆఫీసర్ నాన్నబోయిన ఓదెలు రైతుల సమక్షంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కజొన్నలో ప్రధాన సమస్యగా ఉన్న గడ్డి జాతి మొక్కలను టొరి సూపర్ ఇతర మందుల కంటే సమర్థవంతం నివారిస్తుందని, ఈ మందుపిచ్చికారి చేసిన మూడో రోజు నుండి కలుపు మొక్కలపై ప్రభావం చూపుతోందని ఈ మందును నీటిలో మిశ్రమం చేయడం సులభతరమని, మొక్కజొన్న వేసిన రైతులు కలుపు మొక్కల నివారణకు టొరి సూపర్ ని ఉపయోగించి అధిక దిగుబడులు పొందాలి అన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు మరియు డీలర్ రమణారెడ్డి కంపెనీ ఫీల్ స్టాప్ శివ పాల్గొన్నారు.

# చేతులు పరిశుభ్రంగా ఉంచుకోవడం తోనే ఆరోగ్యం

పర్వతగిరి (అక్టోబర్ 15 )సూర్య న్యూస్: ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు పాక రమేష్ బాబు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో మాలోతు శంకర్ నాయక్ పాల్గొని చేతులు శుభ్రంగా ఉంచుకోవడం వల్ల అతి సార, శ్వాస కోశ వంటి రోగాల నుండి దూరంగా ఉండవచ్చని సూచించారు. జిల్లా స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ మలినేని శ్రీనివాసరావు మాట్లాడుతూ స్నానం కన్నా చేతులను శుభ్రంగా ఉంచుకోవడం అతి ముఖ్యమని అన్నం తినే ముందు, మలవిసర్జన తర్వాత చేతులను సబ్బుతో బాగా రుద్ది శుభ్రపరచుకోవాలని విద్యార్థులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీఓ పాక శ్రీనివాస్ , ఎంఈఓ జి. లింగారెడ్డి పంచాయతీ కార్యదర్శి రఘు మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




# బిఆర్ఎస్ పార్టీ ఎస్సీ సెల్ నియోజకవర్గ కన్వీనర్ గా కొయ్యడ మహేందర్ నియామకం



వేలేరుఅక్టోబర్ 15 సూర్య న్యూస్: మండలంలోని పీచర గ్రామానికి చెందిన కొయ్యడ మహేందర్ ను స్టేషన్ ఘన్ పూ ర్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎస్సి సెల్ కన్వీనర్ గా ,స్టేషన్ ఘన్ పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అధికారికంగా నియమించారని మహేందర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా మహేందర్ మాట్లాడుతూ స్టేషన్ ఘన్ పూర్ బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ఎస్సీ సెల్ కన్వీనర్ గా నియమించినందుకు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ టి.రాజయ్యకు ఇతర నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ పునర్ వైభవం తెస్తానని అహర్నిశలు కృషి చేస్తానని తెలిపారు.

# నూకల నరేష్ రెడ్డి కి నివాళులర్పించిన బిఅర్ఎస్ నాయకులు



వరంగల్ ప్రతినిధి అక్టోబర్15 మేజర్ న్యూస్(సూర్య): బిఆర్ఎస్ నాయకులు నూకల నరేష్ రెడ్డి చిత్రపటానికి నివాళులర్పించారు.అనారోగ్యంతో ఇటీవల మృతి చెందిన నరేష్ రెడ్డి దశదిన కర్మకాండ మంగళవారం ఆయన స్వగ్రామం మరిపెడ మండలం పురుషోత్తమయ గూడెంలో జరిగింది.ఈ కార్యక్రమానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర,శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్,మాజీ మంత్రులు హరీష్ రావు, దయాకరరావు సత్యవతి రాథోడ్, రెడ్యానాయక్, మాజీ ఎంపీ మాలోతు కవిత తదితరులు నరేష్ రెడ్డి చిత్రపటానికి పూలుజల్లి శ్రద్ధాంజలి ఘటించారు.నరేష్ రెడ్డి కుమారులు,కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను పరామర్శించారు.ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతున్ని ప్రార్థించారు.వారి తో మాజి ఎమ్మెల్యేలు,జిల్లా బిఅర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ జిల్లా స్థాయి కళా ఉత్సవ్ పోటీలు






మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య):- మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని ఎంపీపీస్ గర్ల్స్ , గుమ్ముడూరు పాఠశాల యందు అక్టోబర్ 17వ తారీఖున నిర్వహించబడతాయిని జిల్లా విద్యాశాఖ అధికారి వి. రాజేశ్వరరావు తెలియజేశారు. ఈ పోటీలలోఅన్ని ప్రభుత్వ, ప్రైవేటుహోపాఠశాలలు మరియు కళాశాలలో(అన్ని సంక్షేమ పాఠశాలలో మరియు కళాశాలలో)చదువుతున్నహో9వ, 10వ, 11వ %డ%12వ తరగతులు చదువుతున్న విద్యార్థులుహో పాల్గొనవలసిందిగా తెలియజేశారు...స్వర సంగీతం, ఇన్స్ట్రుమెంటల్ మ్యూజిక్, డాన్స్ థియేటర్ డ్రామా, విజువల్ ఆర్ట్స్, స్టోరీ టెల్లింగ్ పైన తెలిపిన ఆరు అంశాలలో పోటీలు(సోలో-1 మరియు గ్రూప్ -5)నిర్వహించబడతాయిని వివరాలకు కళ ఉత్సవ్ -2024 నిర్వాహకులు ఆజాద్ చంద్రశేఖర్ 9866108880, అప్పారావు 9849598281, సాంసన్హోసుధాకర్ 9052980678 ను సంప్రదించాలని తెలియజేశారు.

## గురుకుల అద్దె భవనాల కు అద్దె కట్టలేని పరిస్థితి లో ప్రభుత్వం ఉందా

**కాసేపే మెయిన్ గేట్ కు తాళం**

**కొద్ది సేపటికి అనుమతి చిన్న గేటుకు తాళం**



తొర్రూర్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) తొర్రూరు పట్టణ కేంద్రంలోని జ్యోతిరావు పూలే పాఠశాల అద్దె కొన్ని నెలలుగా చెల్లించడం లేదని గేట్లకు తాళం వేసిన భవన యజమాని.ప్రభుత్వం వెంటనే బకాయిలు చెల్లించాలని, అప్పుడే తాళం తీస్తామని భవన యజమాని డిమాండ్ చేసినట్టే చేసి కాసేపు ఆర్భాటం చేశారు.కొద్ది సెపటికి అనుమతి.

# డ్రైనేజీ సైడ్ కాలువల నిర్మాణంలో అలసత్వం









**కాంట్రాక్టర్ నిర్లక్ష్యమా అధికారుల అలసత్వమా**

**డ్రైనేజీ నిర్మాణం పేరుతో తాగు నీటికి కట కట**

**కరెంట్ పాల్స్ తీయ కుండా నిర్మాణం**

**ఇంటికి 5000 నుండి 10000 వరకు ఖర్చు**

**కాల పరిమితి చెప్పకుండా నిర్మాణం**

తొర్రూర్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య ) తోరూర్ పట్టణంలో సైడ్ కాలువల నిర్మాణం లో కరెంట్ పోల్స్ తీయకుండా నిర్మాణం చేపట్టడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతు న్నారు. ప్రజా అవసరం కొరకు మున్సిపాలిటీ వారు మిషన్ భగీరథ నీరు త్రాగు నీరు సరపరా చేయలేక పోవడం మినరల్ వాటర్ కోన డానికి అదనపు భారం ప్రతి కుటుంబం భరించాల్సి వస్తుంది. చిన్న వర్షానికి ఇబ్బంది పడుతున్నారు.కరెంట్ పొల్లు ఎప్పుడు తొలిగిస్తారు పూర్తి డ్రైనేజీ కాలువలు ఎప్పుడు పూర్తి చేస్తారో అని ప్రజల కు విషయం తెలియక ఇబ్బంది పడుతున్నారు.అధికారులు ఇప్పటి కైనా ఎన్ని రోజుల కు పూర్తి చేసి ప్రజ ల కు స్పష్టమైన అభయం ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.పాలకేంద్రం టీచర్స్ కాలనీ బస్టాండ్ ప్రాంత ప్రజలు వాహన దారులు బాటసారులు స్కూల్ పిల్లలు తీవ్ర ఇబ్బందు లు పడుతున్నారు. డి సి సి బ్యాంకు ముందర చిన్న వర్షానికి చెరువు లా మారిపోతుంది. వరంగల్ ఖమ్మం ప్రధాన రహదారి కావడం వల్ల వాహనాల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. వాహనాలు డీ కొని కొందరు ప్రాణాలు విడుస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు తగు చర్యలు తీసుకొని ప్రజలలకు న్యాయం చేస్తారని కోరుకొంటున్నారు.

# రాహుల్ గౌడ్ భౌతిక దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్యే మురళి నాయక్



నెల్లికుదురు అక్టోబర్ 15 మేజర్ న్యూస్(సూర్య) కాంగ్రెస్ పార్టీలో ఉన్న ప్రతి కార్యకర్తకు ప్రభుత్వం అండగా నిలుస్తుందనిమహబూబాబాద్ శాసనసభ్యులుడాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.మంగళవారం మండలంలోని బ్రాహ్మణ కొత్త పెల్లిగ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెరుమాండ్లశ్రీనివాస్ కుమారుడు పెరుమాండ్ల రాహుల్ గౌడ్(25)అనివార్య కారణాలతో మనస్థాపానికి గురైహైదరాబాదు లో ఉన్న అద్దె గదిలో ఉరి వేసుకొని చనిపోవడంతోమృతదేహాన్ని స్వగృహాన్ని తరలించిన విషయం తెలుసుకొని ఎమ్మెల్యే మురళి నాయక్ రాహుల్ గౌడ్ మృతదేహానికి పూలమాలలు వేసినివాళులర్పించి,వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లవేళలా అండగానిలుస్తుందనిఅధైర్య పడవద్దని మనోధైర్యం చెప్పారు. వారి వెంటమాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యపాల్ రెడ్డి,మండల అధ్యక్షులుగొల్లపల్లి ప్రభాకర్,జిల్లా ఉపాధ్యక్షులుకాసు లక్ష్మారెడ్డి,డిసిసి ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్,జెల్ల వెంకటేష్,నాయకులు పెరుమాండ్ల మల్లేశంగౌడ్,వర్రె అశోక్,తదితరులు ఉన్నారు.

## కిరాణం షాపు యజమాని పై కేసు నమోదు



దుగ్గొండి అక్టోబర్ 15( మేజర్ న్యూస్):దుగ్గొండి పోలీస్ స్టేషన్ పరిధిలోపాన్ షాపు, కిరాణం షాపులు తనిఖీ చేయగా స్వామి రావు పల్లి గ్రామంలోమంగళవారం రాజమౌళి కిరాణం షాపు తనిఖీ చేయగా అందులో సుమారు రూ. 17,600 విలువ గలగుట్కా లభించగా, గుట్కాలు సీజ్ చేసి అట్టి కిరణ షాప్ యజమాని దాసరి రాజమౌళి పై కేసు నమోదు చేసినట్లుఎస్సై నీలోజు వెంకటేశ్వర్లు తెలిపారు. దుగ్గొండి మండలంలో గుట్కా గంజాయి, పిడిఎస్ రైస్ అమ్మినట్టు తెలిసినట్లయితే వారిపై చట్టారీత్యా చర్య తీసుకోబడును అన్నారు. గుట్కా, గంజాయి, పిడిఎస్ రైస్ అమ్మిన వారిపై రెండు కేసులు, అంతకన్నా ఎక్కువ ఉంటే పీడీ యాక్ట్ నమోదు చేసి చర్య తీసుకోబడునని హెచ్చరించారు.

## మహాత్మ జ్యోతిబాపూలే

## గురుకుల పాఠశాలకు తాళం



దుగ్గొండి అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ ): మండలంలోని గిర్నిబావిలో మహాత్మ జ్యోతిబాపూలే గురుకుల పాఠశాలకు మంగళవారం తాళం వేశారు. గత ఎనిమిది నెలల నుండి బిల్డింగ్ అద్దె చెల్లించడం లేదని యాజమాని రాజేందర్ రెడ్డి తాళం వేసి నిరసన వ్యక్తం చేశారు. సెలవుల అనంతరం పాఠశాల ప్రారంభం రోజున పాఠశాలకు విచ్చేసిన ఉపాధ్యాయులు, విద్యార్థులు గంటసేపు ఇబ్బంది పడ్డారు. వెంటనే ఎం జె పి స్టేట్ సెక్రటరీ సైదులు వారం రోజుల్లో రావలసిన బకాయి మొత్తం చెల్లిస్తామని ఫోన్లో మాట్లాడిహామీ ఇవ్వడంతో రాజేందర్ రెడ్డి నిరసన విరమించారు.ద

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు

## ఆదర్శవాణి విద్యార్థి




దుగ్గొండి అక్టోబర్ 15( మేజర్ న్యూస్):ఈనెల 14న ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయి అండర్ 19 రెజ్లింగ్ పోటీలు హనుమకొండ జేఎన్ఎస్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించడం జరిగింది. నిర్వహణలో భాగంగా శ్రీ ఆదర్శవాణి హై స్కూల్ దుగ్గొండి కి చెందిన బొమ్మగాని సాయి నిహాల్ 57 కేజీల విభాగంలో రాష్ట్రస్థాయికి ఎంపికైనాడు. ఎంపికైన సాయి నిహాల్ నీ శ్రీ ఆదర్శవాణి విద్యాసంస్థల చైర్మన్ నాగనబోయిన రవి, డైరెక్టర్ బిక్షపతి పూల బొకేతో సన్మానించారు. చైర్మన్ రవి మాట్లాడుతూ.. ఈనెల 16, 17 తేదీలలో హైదరాబాదులో జరుగు రాష్ట్రస్థాయిలో పోటీలలో వరంగల్ జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని సాయి నిహాల్ ను ఆశీర్వదించారు . ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మణికంఠ రవి, కోచ్ ఇటికాల దేవేందర్, పి ఈ టి లు కార్తీక్, అంజద్ పాష, విజయ్, చైతన్య, చందన పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ పరిధి లో కుక్కలను కట్టడి చేయలేరా

### అంబేద్కర్ నగర్ లో 6 గురిని కరిచిన పిచ్చి కుక్కలు

### చికిత్స కోసం అంబులెన్సు లో

### మహబూబాబాద్ తరలింపు



తొర్రూర్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య )తొర్రూర్ మున్సిపాలిటీ పరిధి లో రోడ్ల మీద కుక్కలు తిరుగుతూ పిల్లల ను ముసలి వాళ్లను బైక్ ల మీద వెళ్లే వారి పై దాడి చేస్తున్నాయి. మున్సిపాలిటి వారు పూర్తి స్థాయి లో నిరోధించ లేక సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు అధికారులు పూర్తి స్థాయి గా నిరోధించేలా చర్యలు తీసుకొవాలని ప్రజలు కోరుతున్నారు. మంగళవారం 15 వ తారీక్ నాడు అంబేద్కర్ నగర్ లో 6 గురిని వెంబడి%శీ%చి పిచ్చి కుక్కలు కరిచి నాయి. చికిత్స కోసం ప్రభుత్వ హాస్పిటల్ కు వెళితే సరియగు మందులు లేక అంబులెన్సు లో జిల్లా కేంద్ర ప్రభుత్వ హాస్పిటల్ తీసుకెళ్లినారు. ఇప్పటి కైనా సరియగు చర్యలు తీసుకొని ప్రభుత్వ హేస్పిటల్ లో సరి యగు మందులు అందుబాటు లో ఉండే లా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని ప్రజలు కోరుతన్నారు.

# సెంట్ జాన్స్ పాఠశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



కాజీపేట సెప్టెంబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) కాజీపేటలోని సెంట్ జోన్స్ ఉన్నత పాఠశాలలో 2005-2006 లో పదవ తరగతి విద్యను అభ్యసించిన పూర్వ విద్యార్థులు, దాదాపు 18 సంవత్సరముల తరువాత పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నారు. సుమారుగా 60 మంది పూర్వ విద్యార్థులు, 15 మంది పూర్వ అధ్యాపకులు బోధించిన సెంట్ జాన్స్ హై స్కూల్ నందు ఒకే వేదికపై విద్యార్థులు, ఉపాధ్యాయులు సంతోష ఉత్సాహాలతో (ఆలింగనం) గుండెలకు హత్తుకొని పూర్వ సంభాషణలను గుర్తు చేసుకుంటూ ఎంతో ఆనందించుకున్నారు. తమకు జీవిత పాఠాలను బోధించిన ఉపాధ్యాయులను పూర్వ విద్యార్థులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఇంతటి మహానుభూతి కి కారణమైన పూర్వ ప్రధానోపాధ్యాయులు సాంటోస్, సైయిదా, సలీమా, అన్వర్, గిరిజా, పద్మావతి, రవిప్రసాద్, సహకరించగా నిహార్, శివ, భాను, రమ్య, సతీష్, దయాసాగర్, కిరణ్, లోహిత, గౌతమ్, క్రాంతి కార్యక్రమానికి ఆర్గనైజ్ చేశారు.

# రతన్ టాటా కు నివాళులు




దుగ్గొండి అక్టోబర్ 15 (మేజర్ న్యూస్): మండలంలోని గిర్నిబావి కాంగ్రేస్ పార్టీ కార్యాలయంలో ప్రముఖ వ్యాపార దిగ్గజం,గొప్ప మానవతా వాది,ఉన్నతశ్రేణి మహనీయుడు రతన్ టాటా కు మంగళవారంనివాళులర్పించి,మౌనం పాటించారు.నర్సంపేట బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డిమాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రతన్ టాటా ను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగే నర్సింగరావు ,జ్యోతి వరంగల్ బ్యూరో టాటా ఏ ఐ ఏ లైఫ్ ఇన్సురెన్సు సీనియర్ మేనేజర్ లింగా రెడ్డి ,గిర్నిబావి గ్రామ పార్టీ అధ్యక్షులు పెండ్లి వెంకటేశ్వర్లు,చలపర్తి గ్రామ పార్టీ అధ్యక్షులు యాదవ రెడ్డి ,నర్సంపేట బ్లాక్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ డ్యాగం శివాజీ,దుగ్గొండి మండల యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కొత్తకొండ రవివర్మ,నర్సంపేట నియోజకవర్గ యూత్ కార్యదర్శి కోరె రాజేష్,మండల నాయకులు అజ్మీర తిరుపతి ,బండారి ప్రకాష్ ,కూచన నాగరాజు,మల్లేష్ ,యూత్ నాయకులు మ్యాక అశోక్,రాజబాబు,గోపి తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా టీకాలు వేయించాలి

## -పశుసంవర్ధక శాఖ నర్సంపేట డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎన్.రెడ్డి



దుగ్గొండి అక్టోబర్15( మేజర్ న్యూస్): పశువులకు గాలికుంటు వ్యాధి సోకకుండా ముందస్తుగా టీకాలను వేయించాలని పశుసంవర్ధక శాఖ నర్సంపేట డివిజన్ అసిస్టెంట్ డైరెక్టర్ బి.ఎన్.రెడ్డి అన్నారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలోని తొగర్రాయి గ్రామంలో పశువులకు గాలుకుంటూ వ్యాధి సోకకుండా ఉండేందుకు టీకాలు వేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ రైతులు పశువులకు వ్యాధులు సోకకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకొని ఇటువంటి కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో 42 తెల్ల పశువులు, 122 గేదెలకు మొత్తం 164 పశువులకు టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిని శారద తెలిపారు. ఈ కార్యక్రమంలో వి ఎల్ ఓ ఎం ఎ గఫర్, గోపాలమిత్రలు అక్బర్ బాషా, రాజ్ కుమార్ రైతులు పాల్గొన్నారు.

# పిడిఎస్ బియ్యం పట్టివేత

**- 22,500 విలువచేసే బియ్యం సీజ్**

**-తూర్పాటి ఐలయ్య పై కేసు నమోదు.**



పరకాల రూరల్ అక్టోబర్ 15 మేజర్ న్యూస్: నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలో పిడిఎస్ బియ్యం దందా నిర్వహిస్తు గ్రామంలో పిడిఎస్ బియ్యం తక్కువ ధరకు కొనుగోలు చేసి ఎక్కువ ధరకు విక్రయిస్తున్నాడని నమ్మదగిన సమాచారం మేరకు చర్లపల్లి గ్రామంలో కానిస్టేబుల్స్ నరసింగం.సంతోష్.నోమేష్.పోలీస్ పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా గ్రామానికి చెందిన తూర్పాటి ఐలయ్య బుడగ జంగాల కాలనీ ఇంటి వద్ద రేకుల షెడ్ లో 30 బస్తాలు 15 క్వింటాళ్ల బియ్యం 22,500 విలువచేసే దొడ్డ బియ్యం నిల్వ చేసి ఉండడం జరిగింది. ఇద్దరి పంచుల సమక్షంలో ఇట్టి బియ్యం ఎక్కడివి అని ఐలయ్యను విచారించగా కుటుంబాన్ని పోషించుకోవడానికి ఆర్థిక ఇబ్బందులు తలెత్తడంతో దొడ్డు బియ్యం వ్యాపారం చేసుకుంటూ ఎక్కువ రేటుకు అమ్ముకుంటూ కుటుంబాన్ని పోషించుకుంటున్నానని తెలపడం జరిగింది. నిందితుడు ఐలయ్య పై కేసు నమోదు చేసి అట్టి బియ్యం సీజ్ చేయడం జరిగిందని పరకాల సిఐ క్రాంతి కుమార్ తెలియజేశారు. పిడిఎస్ బియ్యం పట్టుకున్న కానిస్టేబుల్స్ ను సిఐ అభినందించారు.

## ఆత్మహత్యా యత్నానికి ప్రయత్నించిన యువకుడిని కాపాడిన మడికొండ పోలీసులు



కాజీపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య)దుగ్గొండి మండలం మదనపల్లి గ్రామానికి చెందిన రాసమల్ల రమేష్ (27) ప్రస్తుతం హైదరాబాదు లో ప్రైవేటు ఉద్యోగం చేస్తూ ఉండేవాడు. దసరా పండగకి ఇంటికి రాగా, ఇంట్లో గొడవపడి మనస్థాపం చెందిన రమేష్ మంగళవారం రోజు ఇంట్లో నుండి బయటకు వచ్చి సూసైడ్ నోట్ రాసుకొని, వాట్సాప్ కాల్ ద్వారా వారి ఇంటి సభ్యులకు నేను చనిపోతున్నాను అని తెలియచేసి ఆత్మహత్య చేసుకోవడానికి ( మడికొండ) అయోధ్య పురం రైల్వే ట్రాక్ పైకి వెళ్లాడు వారి కుటుంబ సభ్యులు వెంటనే వందకు డయల్ చేసి విషయాలను చెప్పారు. 100 డయల్ ద్వారా ఈ విషయాన్ని తెలుసుకున్న మడికొండ బ్లూ కోర్ట్ పోలీసులు హెడ్ కానిస్టేబుల్ రామనాథం మరియు కానిస్టేబుల్ వాసు లు తెలుసుకొని హుటా హుటిన సంఘటన స్థలానికి వెళ్లి వెతికి యువకుడి ప్రాణాలు కాపాడి అతనికి నచ్చచెప్పి పోలీస్ స్టేషన్ కి తీసుకువెళ్లారు. మడికొండ ఇన్స్పెక్టర్ పుల్యాల కిషన్ ఆ యువకుడి కుటుంబ సభ్యులను పిలిపించి కౌన్సిలింగ్ చేసి పంపించారు.

# ఘనంగా అబ్దుల్ కలాం జయంతి

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య):-మహబూబాబాద్ మున్సిపాలిటీ అర్బన్ 6వ వార్డు బేతోలు గ్రామంలో దివగత మాజీ రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు బేతోలు గ్రామంలో అబ్దుల్ కలాం యూత్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు షేక్ యూసుఫ్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. పేద కుటుంబంలో జన్మించిన అబ్దుల్ కలాం ఉన్నంత విద్యాసభ్యసించి శాస్త్రవేత్తగా ఎదిగారని యావత్ ప్రపంచ దృష్టిని తన వైపు తిప్పుకున్న మహనీయుడు అని కొనియాడారు సైంటిస్ట్ గా సేవలు అందించడమే కాకుండా రాష్ట్రపతిగా దేశ అత్యున్నత పదవిని అదిరోహించారని అన్నారు. ఈ కార్యక్రమంలో షేక్ ఖాదర్ బాబా, షేక్ జావిద్, షేక్ ఇమ్రాన్, షేక్ గౌస్, షేక్



రియాజ్,ఎండి ఇర్ఫాన్, షేక్ ఫయాజ్, షేక్ నహీద్ బాబా, సయ్యద్ నాజర్, హర్షత్ బాబా, షేక్ ఫయాజ్, షేక్ ముజీఫ్, షేక్ షారుక్, షేక్ జహీర్, షేక్ మున్న, షేక్ హజారుద్దీన్, షేక్ రెహాన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రొఫెసర్ సాయిబాబా మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటు.



**- తుడుం దెబ్బ రాష్ట్ర కో- కన్వీనర్, ఆగబోయిన రవి**

కొత్త గూడ, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)ప్రొఫెసర్ సాయిబాబా మరణం ఆదివాసి సమాజానికి తీరని లోటు అని తుడుం దెబ్బ రాష్ట్ర కో - కన్వీనర్ ఆగబోయిన రవి అన్నారు.మంగళవారం నాడు కొత్తగూడ గ్రామ పంచాయితీ కార్యాలయం లో ఆదివాసుల హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ ఆధ్వర్యంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి నివాళు లు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఆగబోయిన రవి మాట్లాడుతూ.. ప్రొఫెసర్ సాయిబాబా మరణం ఆదివాసీ ల కు తీరని లోటు అని, అయన పాశావిక కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఆదివాసీల పైన కొనసాగిస్తున్న విధ్వంసక చర్యల ను ఎప్పటికప్పుడు వ్యతిరేకిస్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం ప్రజా స్వామ్య పద్ధతుల్లో ప్రజలను ప్రజా పోరాటానికి సంసిద్ధం చేసిన ప్రజ్ఞ శీలి మహా మేధావి అని ,ప్రజల హక్కుల కోసం నిలబడి నందుకు, మేధావిగా ఉన్నందుకు ఆయన పై అక్రమ కేసులు బనాయి%శీ%చి 3588 రోజులు నాగపూర్ అండా సెల్లులో నిర్బంధించారని 90% వికలాంగుడు అయినా కూడా మోడీ, షా ప్రభుత్వం దారుణంగా,కర్కశంగా వ్యవహరించిందని,సాయిబాబా మేధావి, రచయిత, అట్టడుగు పొరల్లో నుంచి ఎదిగిన ప్రజా గొంతుక అయన విడుదలైన కొద్దిరోజుల్లోనే ఇలా మరణించడం విషాదకరం అని ఆయన ఆశయాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో ఈక నాగేశ్వర్ రావు,ఆగబోయిన చిన్న రవి,సిద్దబోయిన లక్ష్మి నారాయణ, ప్రవీణ్,శరత్,లు పాల్గొన్నారు.

# స్వచ్ఛభారత్, స్వచ్ఛ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా రైల్వే ఉద్యోగుల పిల్లలకు డ్రాయింగ్ కాంపిటీషన్స్ నిర్వహించిన రాఘవేంద్ర



కాజీపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) గత నెల సెప్టెంబర్ 15వ తేదీ నుండి అక్టోబర్ 15వ తేదీ వరకు భారత రైల్వేలో నిర్వహిస్తున్నటువంటి స్వచ్ఛ పక్వాడ్, స్వచ్ఛభారత్ లో భాగంగా సౌత్ సెంట్రల్ రైల్వే ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దక్షిణ మధ్య రైల్వే కాజీపేట జనరల్ ఇన్స్టిట్యూట్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి రైల్వే ఉద్యోగుల పిల్లలకు " స్వచ్ఛభారత్ అనే అంశం పైన" పెయింటింగ్ కాంపిటీషన్ నిర్వహించడం జరిగింది.

ఇందులో 18 మంది పిల్లలు పాల్గొనగా మొదటి, రెండవ, మూడో బహుమతులను ఎంపిక చేసి మొదటి బహుమతి పొందిన కుమారి పి.జాహ్నవి, రెండవ బహుమతి పొందిన కుమారి ఎల్.

వర్షిత, మూడో బహుమతి పొందిన కుమారి బి. మధుశ్రీ బాలికలకు కాజీపేట రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ చైర్మన్ ఆర్. ప్రశాంత్ కృష్ణ సాయి సీనియర్ డిఇఇ ఎలక్ట్రిక్ లోకో షెడ్ చేతుల మీదుగా మెమొంటోలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాజీపేట రైల్వే జనరల్ ఇన్స్టిట్యూట్ సెక్రెటరీ దేవులపల్లి రాఘవేందర్, ట్రెజరర్ గిరిమిట్ల రాజేశ్వరరావు, కార్యవర్గ సభ్యులు సందే ప్రవీణ్ మరియు విజేతల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రాహుల్ మృతి కుటుంబానికి తీరని లోటు

## రాహుల్ మృతదేహానికి నివాళులర్పించిన బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు



నెల్లికుదురు అక్టోబర్15మేజర్ న్యూస్(సూర్య) పెరుమాండ్ల రాహుల్ మృతి వారి కుటుంబానికి తీరని లోటు అనిబ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవరెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లి గ్రామానికి చెందినకాంగ్రెస్ పార్టీ కార్యకర్త పెరుమాండ్లశ్రీనివాస్ కుమారుడు రాహుల్ మనస్థాపానికిగురైహైదరాబాద్అద్దెఇంట్లోఉరేసుకొని మృతిచెందడంతోరాహుల్ మృతదేహాన్ని స్వగృహానికి చేర్చిన వెంటనే మహబూబాబాద్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యాదవ రెడ్డి,మాజీ జెడ్పీటిసిహెచ్ వెంకటేశ్వర్లు రాహుల్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, వారి కుటుంబ సభ్యులను ఓదార్చే ప్రగాఢ సానుభూతి తెలిపారు.అనంతరంవారుమాట్లాడుతూ యువత జీవితంలో ఎన్నో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందనివాటినిఎదుర్కోవాలి కానీమనస్థాపానికి గురైతల్లిదండ్రులను కన్నీటికి గురి చేయొద్దని అన్నారు.వారి వెంటమండల అధ్యక్షుడుగొల్లపల్లి ప్రభాకర్, కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు పిట్టల మురళి,గోగులమల్లయ్య,నెల్లికుదురుపట్టణఅధ్యక్షుడు రత్నపురం యాకయ్య, వద్రేఅశోక్,నాయకులు తదితరులు ఉన్నారు.

# వైష్ణవి ని సన్మానించిన మాజీ సర్పంచ్



కొత్తగూడ అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండలంలోని రామన్నగూడెం గ్రామంలో ఇటీవల ప్రభుత్వం విడుదల చేసిన డీఎస్సీ ఫలితాలలో ఉద్యోగం సాధించిన గుగ్గిళ్ళ పుష్ప-వెంకన్న ల కుమార్తె వైష్ణవి 156 ర్యాంక్ తో ఉద్యోగం సాధించి గ్రామంలో ఆదర్శంగా నిలిచారని రామన్నగూడెం తండా మాజీ సర్పంచ్ బానోత్ సుగుణ కిషన్ నాయక్ అన్నారు. నేటితరం యువత సైతం ప్రభుత్వ ఉద్యోగాలపై మక్కువ పెంచుకోవాలని కన్న తల్లిదండ్రులకు పుట్టిన గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు దయ్యాల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ పిట్టల దేవేందర్, ఉపేందర్, ఈసం నాగేశ్వరరావు, వెంకటేశ్వర్లు, సుధీర్, బానోత్ బాలాజీ, గోపాల్, నారాయణ, కొమ్మాలు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మానుకోట మున్సిపాలిటీవార్డులు అభివృద్ధి ఎప్పుడు






**కెసిఆర్ ఇచ్చిన 50 కోట్ల నిధులు ఎప్పుడు వస్తాయి,**

**సిపిఐ మహబూబాబాద్ పట్టణ సమితి సమావేశంలో**

**సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారథి రెడ్డి**

మహబూబాబాద్ టౌన్, అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య):-భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మహబూబాబాద్ పట్టణ సమితి సమావేశంలో మంగళవారం చింతకుంట్ల వెంకన్న అధ్యక్షతన స్థానిక వీరభవన్ లో జరిగింది. ఈ సమావేశం ప్రారంభానికి ముందు ప్రొఫెసర్ సాయిబాబా కి సిపిఐ పట్టణ సమితి వైపు నుండి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సిపిఐ పట్టణ సమితి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ నాడు ఎన్నికల సమయంలో మానుకోట మున్సిపాలిటీకి కేసిఆర్ ప్రకటించిన 50 కోట్ల రూపాయలు ఏమైనాయిని ఇంతవరకు 50 కోట్ల రూపాయలు మానుకోట అభివృద్ధికి రాలేదన్నారు కేవలం మాటలు చెప్పి మానుకోట ప్రజలను ఆనాటి టిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. ఇంతవరకు దానిపై ప్రస్తుతం ఉన్న నాటినేటి టిఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు నోరు మెదపడం లేదన్నారు 50 కోట్లు మా కేసీఆర్ ఇచ్చింద్రు అని నాడు గొప్పలు చెప్పుకొని నేడు ముఖం చాటేశారన్నారు. కనీసం ఇప్పుడున్న మున్సిపాలిటీ చైర్మన్ టిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు ఏ రోజైనా 50 కోట్ల నిధులపై మాట్లాడారాని 50 కోట్ల నిధులు మానుకోటకు వచ్చేవరకు పోరాటం ఆగదన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో మానుకోట అభివృద్ధికై దశల వారి పోరాటాలు ప్రజల పక్షాన నిలబడి చేస్తామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పెరుగు కుమార్, దేశపల్లి నవీన్ చింతకుంట్ల వెంకన్న, మామిళ్ల సాంబలక్ష్మి, వెలుగు శ్రావణ్, ఎండి మహమూద్, ఆబోతు అశోక్, మాలోతు రవీందర్, వంకాయలపాటి చిరంజీవి, మందశంకర్, నాగేల్లి యాకమ్మ, పురం భాగ్యమ్మ, ఎర్రోజు పద్మ ముడుసు రాణి, ఆలేటి మహేష్, గాదం శ్యాం ప్రసాద్, యాదవ్ హర్షవర్ధన్, శ్రీనాథ్, కూరాకుల పాల్ దిలీప్ దొనికేని రమేష్, నటరాజ్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# మా తండా రోడ్డు బాగు చేయించిన ఎస్సై కుశ కుమార్





కొత్తగూడ, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)ఆ తండాకు రహదారి ఆ చెరువు కట్టే... ఆ కట్ట చిత్తడిగా గుంతలు పడి ఉండడంతో నడవడానికి... ఇబ్బంది పడుతున్న ఆ తండావాసుల కష్టాన్ని చూసిన స్థానిక ఎస్సై కట్టపై మొరం పోయించి చదును చేస్తున్నారు... తండావాసుల కష్టాన్ని గుర్తించిన ఎస్ఐకి కృతజ్ఞతలు తెలుపుతున్నారు... కొత్తగూడ మండలం రామన్నగూడెం శివారు కపుల నారాయణకుంటి కొర్ర తండా వాసులు. రామన్నగూడెం మీదుగా కొర్ర తండాకు వెళ్లే రహదారిలోని కుంట వెళ్లాలంటే చెరువు కట్టే శరణ్యం. ఆ కట్ట రహదారి గుంతలు పడి చిత్తడిగా మారడంతో నిత్యం ప్రయాణించడానికితండావాసులుఇబ్బందులుఎదుర్కొంటున్నార ు. ఇబ్బందులను స్వయంగా చూసిన కొత్తగూడ ఎస్ఐ కుశ కుమార్ చెరువు కట్టపై మొరం పోయించి చదును చేయిస్తున్నారు. తండావాసుల ఇబ్బందులను గుర్తించి ఎస్సై చొరవ తీసుకొని మా రహదారని బాగు చేయిస్తున్నాడంతో తండావాసులు కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు. కొత్తగూడ ఎస్సైగా విధులు నిర్వహిస్తూ. అనతి కాలంలోనే ప్రజల సమస్యలను అవగాహన చేసుకుని. తోచిన విధంగా వారి కష్టాలను తీర్చే ప్రయత్నం చేస్తూ.పలువురు మన్ననల్లు పొందుతున్నాడు.



# పరామర్శ

కురవి అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): కురవి మండలం అయ్యగారిపల్లి గ్రామానికి చెందినప్రముఖ న్యాయవాది మేక సురేష్ రెడ్డి మోకాలి శస్త్ర చికిత్స చేసుకున్నారు .విషయం తెలుసుకున్న మాజీమంత్రి, ఎమ్మెల్సీ సత్యవతిరాథోడ్ మంగళవారం వారి ఇంటికి వెళ్ళి పరామర్శించారు.ఎమ్మెల్సీ వెంట భారాస జిల్లా సీనియర్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి, మండల సీనియర్ నాయకులు బోడ శ్రీనివాస్ తదితరులున్నారు.

# కాజీపేట రైల్వే స్టేషన్ ను ఆకస్మిక తనిఖీలు చేసిన కాజీపేట పోలీస్






కాజీపేట అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య) వరంగల్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు యాంటీ డ్రగ్ టీమ్ మరియు కాజిపేట్ పోలీసులు సంయుక్తంగా కాజిపేట్ రైల్వే స్టేషన్ నందు నార్కోటిక్, డాగ్ సహాయం తో ఆకస్మిక తనిఖీలు నిర్వహించడం జరిగింది. ఈ తనిఖీలలో యాంటీ డ్రగ్స్ టీమ్ ఇన్స్పెక్టర్ జె సురేష్, కాజిపేట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, ఆర్ఐ శివ కేశవులు, ఎస్ఐ లు, ఆర్ ఎస్ఐ లు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఎవరైనా గంజాయి సేవిస్తూ లేక అమ్ముతు కనిపించడం జరిగితే 8712584473 నెంబర్ కు ఫోన్ చేసి తెలుపగలరని పోలీస్ వారు విజ్ఞప్తి చేశారు. ఈ సమాచారం తెలిపిన వారి నిర్భయంగా పోలీసు వారికి సమాచారం అందించాలని, వారి వివరాలు అత్యంత గొప్యంగా ఉంచబడుతుందని మరియు ఈ సమాచారం తెలిపిన వారికీ తగిన పారితోశకం కూడా ఇవ్వబడుతుందని పోలీస్ అధికారులు తెలిపారు.

# దేశానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం



కొత్తగూడ, అక్టోబర్ 15 (మేజర్ న్యూస్ (సూర్య)దేశానికే ఆదర్శప్రాయుడు అబ్దుల్ కలాం అని ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ (స్పోర్ట్స్ స్కూల్ ) ప్రధానోపాధ్యాయులు డి. సారయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన సంక్షేమ మోడల్ స్పోర్ట్స్ స్కూల్ లో డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం 93వ జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి సారయ్య మాట్లాడుతూ ఏపీజే అబ్దుల్ కలాం తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరంలో పేద కుటుంబంలో జన్మించి ఎన్నో కష్టాలను ఎదుర్కొని మద్రాస్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ చెన్నై నుండి ఏరోనాటికల్ ఇంజనీరింగ్ పట్టా పొందిన తర్వాత 1960 సంవత్సరంలో డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ లో శాస్త్రవేత్తగా చేరాడు. 1969 లో భారత అంతరిక్ష పరిశోధన సంస్థ( ఇస్రో) లో చేరి మొట్టమొదటి స్వదేశీ ఉపగ్రహ వాహనం ఎస్ ఎల్ వి 3 తయారీలో పనిచేశాడు. 2002 జూలై 18న కలాం బ్రహ్మాండమైన ఆదిక్యంతో 90 శాతం ఓట్లతో గెలుపొంది భారత 11వ రాష్ట్రపతిగా ఎన్నికైనాడు భారతదేశ అత్యున్నత పురస్కారం భారతరత్న అందడం జరిగింది. విద్యార్థులు అబ్దుల్ కలాంను స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల స్టాఫ్ సెక్రటరీ అల్లం వెంకటయ్య,డిప్యూటీ వార్డెన్ ఐలబోయిన జంపయ్య, సీనియర్ ఉపాధ్యాయులు సుబ్బారావు,రాజమ్మ, మంగీలాల్,రేగ పాపయ్య, చుంచ కొమ్మలు, సరస్వతి,చుంచ శ్రీనివాసులు, వాసం వీరస్వామి, సీతమ్మ, పెనుక ప్రభాకర్, పాపయ్య, సారయ్య, కొమ్మక్క, స్వరూప, రాజేందర్, విజయలక్ష్మి, విజయ,యాకలక్ష్మి, దేవేందర్, సందీప్ కుమార్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

# దొంగతనం కేసులో నిందితుడు అరెస్ట్

### -ఎస్సై రమేష్ బాబు

### తాళం వేసిన ఇండ్లనుఎంచుకుంటున్న దొంగలు

నెల్లికుదురు అక్టోబర్ 15 మేజర్ న్యూస్(సూర్య) మండలంలోని చుట్టుపక్కల గ్రామాలలో తాళం వేసినఇండ్లలోపట్టపగలేదొంగలు చోరపడుతున్నార ని ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ఎస్సై రమేష్ బాబు అన్నారు.మంగళవార%శీ% విలేకరుల సమావేశంలో ఎస్సై రమేష్ బాబు మాట్లాడుతూ తొర్రూరుమండలంలోని సోమవరపు కుంట తండా శివారుతుల్స్య తండాకి చెందిన నిందితుడు బానోతునవీన్ తాళంవెసిన ఇంట్లోదొంగతనం చేయడమే అరెస్టు చేసి రిమాండ్ పంపించినట్లుఎస్సై తెలిపారు.నిందితుడి వద్దనుంచి ఫోన్,బైక్ స్వాదినపరచుకున్నట్టు తెల్లపారు.ఇళ్లకు తాళం వేసివెళ్లేవారువారి డబ్బులు నగలనుజాగ్రత్త చేసుకోవాలనిఅన్నారు.నాలుగు ఐదు రోజులు వెళ్ళవలసి వస్తే పోలీసువారికిసమాచారం అందివ్వాలని అన్నారు.






## అనారోగ్యంతో బాధపడుతూ ఆత్మహత్య

కేసముద్రం,అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య): అనారోగ్యంతో బాధపడుతూ ఏశబోయిన లింగయ్య (53) అనే వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు. మంగళవారం ఎస్ ఐ మురళీధర్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని మహమూద్ పట్నం గ్రామానికి చెందిన మృతుడు లింగయ్య గత కొన్ని రోజులుగా కిడ్నీల కు సంబంధించిన వ్యాధితో బాధపడుతున్నాడు. మంగళవారం ఇంటిలో ఎవరు లేని సమయంలో లింగయ్య పురువుల మందు తాగి ఆత్మహత్య యత్నం చేసుకోగా చికిత్స నిమిత్తం మహబూబాబాద్ కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని కుమారుడు ప్రవీణ్ కుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ మురళీధర్ రాజ్ తెలిపారు.

# బదిలీ పై సీరోల్ ఏఈ జయప్రకాష్ నారాయణ.



కురవి (సీరోల్) అక్టోబర్ 15 మేజర్ న్యూస్ (సూర్య): సిరోల్ ఏ ఈ గా విధులు నిర్వహిస్తున్న జయప్రకాష్ నారాయణ తొర్రుర్ టెక్నీకల్ ఏఈగా సిరోల్ నుండి బదిలీ పై వెళ్లారు. ఈ సంధర్భంగా లైన్ ఇన్సెపెక్టర్ జితేందర్, అసిస్టెంట్ లైన్ మెన్ లుజితేందర్,అసిస్టెంట్ హరిప్రసాద్,నరేష్ రాజేష్ ,శ్రీనివాస్ తదితర సిబ్బంది ఏఇ జయప్రకాష్ నారాయణ ను ఘనంగా సత్కరించారు.

## ప్రజాస్వామిక వాదులు ప్రొఫెసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తితో ఏకం కావాలి.

### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి.



కురవి అక్టోబర్ 15, మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజాస్వామిక వాదులు ప్రొఫెసర్ సాయిబాబా పోరాట స్ఫూర్తితో ఏకం కావాలని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నల్లు సుధాకర్ రెడ్డి అన్నారు.మంగళవారం సిపిఐ కురవి మండల సమితి ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి అర్పించారు .ఈ సందర్భంగా నల్లు సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ గత పది సంవత్సరాలుగా ఈ దేశంలో ప్రశ్నించే ప్రగతిశీల శక్తులపై, కవులు,కళాకారులు,పౌర హక్కుల నేతలపై అర్బన్ నక్సలైట్స్ దేశద్రోహులు అనే రకరకాల పేర్ల తో హతమార్చుడం ఆ కోవలోనే 90 శాతం అంగవైకల్యం కలిగిన ప్రొఫెసర్ సాయిబాబా పై ఉగ్రవాదులపై మోపే ఉపా చట్టాన్ని మోపి పది సంవత్సరాలు నిర్బంధించడం నిజంగా భారత ప్రజాస్వామ్యానికి తలవంపులేనని, సాయిబాబా మరణం ముమ్మాటికీహా రాజ్యం చేసిన హత్యేననిహా అన్నారు. కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి బుర్ర సమ్మయ్య, గ్రామ కార్యదర్శి తురక రమేష్, దూది కట్ల సారయ్య, బొల్లం అనిల్,విజయ్ బాదావత్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.